సాక్షి 24|7

సంగారెడ్డి

సోమవారం 1-1-2018







- మనస్పర్థలు తలెత్తిన దంపతులకు కౌన్సెలింగ్ ఇస్తున్న కుటుంబ సలహా కేంద్రం
- ఉమ్మడి జిల్లాలో 516 కేసుల పరిశీలన
- 2017లో 68 కేసుల పరిష్కారం
- మాటపట్టింపులు వీడి ఒక్కటవుతున్న దంపతులు

కొత్త కాపురం

డిగ్రీ చదువుకున్న సిద్దిపేటకు చెందిన అమ్మాయికి.. ఇంటర్ చదువుకున్న దుబ్బాక మండలానికి చెందిన అబ్బాయితో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన తర్వాత అమ్మాయిని బీఎడ్‌తో పాటు పీజీ కూడా చదివించాడు. మూడేళ్ల వరకు ఆ దంపతులిద్దరూ బాగానే ఉన్నారు.

ఈ సమయంలోనే భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. భర్త తనను పట్టించుకోవడం లేదని.. ఆలనా పాలనా చూడడం లేదని భార్య పేర్కొంటుండగా.. భార్యపై అనుమానంతో ఇద్దరూ దూరమయ్యారు. వారికి ఏడాదిన్నర పాప ఉంది. విడిపోయిన భార్యాభర్తలు కోర్టులో ఒకరిపై ఒకరు కేసులు పెటుకున్నారు. కోర్టు, లాయర్లు, మధ్యవర్తుల వద్ద పంచాయితీలు జరుగుతూనే ఉన్నాయి. ఈ సమాచారం తెలుసుకున్న కుటుంబ సలహా కేంద్రం కౌన్సిలర్లు దూరమైన ఆ జంటకు, వారి కుటుంబసభ్యులకు మూడు నెలల క్రితం వివాహబంధంపై కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఈ జంట వేరు కాపురం పెట్టి ప్రస్తుతం సిద్దిపేటలో నివాసముంటోంది. ఇలాంటివే మరెన్నో చిన్న చిన్న కారణాలు.. స్పర్థలు.. మాట పట్టింపులతో దూరమవుతున్న జంటలను కలుపుతోంది గజ్వేల్‌లోని కుటుంబ సలహా కేంద్రం. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఇక్కడికి వస్తున్న అనేక జంటలకు ఈ కేంద్రంలో కౌన్సెలింగ్ ఇచ్చి కాపురాలను నిలబెడుతున్నారు.

ప్రత్యేక కథనం.. 8-9లో

– గజ్వేల్‌రూరల్



సంగారెడ్డిలోని ఓ పాఠశాలలో కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు (ఇన్‌సెట్) బేకరీలో కేకుల కొనుగోళ్లు



కొత్త సంవత్సరానికి గ్రాండ్ వెల్‌కమ్ చెప్పేందుకు జిల్లావాసులు సిద్ధమయ్యారు. ఏడాదంతా గుర్తుండేలా వేడుకలను ధూంధాంగా జరుపుకొనేందుకు ఎవరికివారు ప్లాన్ చేసుకున్నారు. కొంతమంది కుటుంబసభ్యులతో కలిసి రోజంతా సరదాగా గడిపేందుకు సిద్ధం కాగా.. ఇంకొందరు మిత్రులతో కలిసి ఎంజాయ్ చేసేందుకు రెడీ అయ్యారు. మరికొందరు పర్యాటక ప్రాంతాలకు వెళ్లి ఉత్సాహంగా సందడి చేసేందుకు సన్నద్ధమయ్యారు. ప్రత్యేక పూజలు.. ప్రార్థనలకు ఆలయాలు, చర్చిలు ముస్తాబయ్యాయి. మరోవైపు రంగులు.. కేక్‌ల కొనుగోళ్లతో ఆదివారం మార్కెట్లలో ఎక్కడ చూసినా కోలాహలం నెలకొంది.

– సాక్షి, నెట్‌వర్క్, చిత్రాలు: సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

వివరాలు 8-9లో ▶

నేటి నుంచి మోతీమాత జాతర



వివరాలు 16లో ▶

కోహీర్‌లో చలిపులి



- కనిష్ట ఉష్ణోగ్రతల్లో రాష్ట్రంలోనే మూడోస్థానం
- కోహీర్‌లో 7.8, దిగ్వాల్‌లో 8.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు
- వణికిపోతున్న జనం

2లో

ఎరువులకు ఈ-పాస్



ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ -పాస్ యంత్రాన్ని పరిశీలిస్తున్న డీలర్

- నేటి నుంచి వేలిముద్ర వేస్తేనే ఎరువులు
- కొనుగోళ్లకు ఆధార్ కార్డు తప్పనిసరి
- ఇప్పటికే డీలర్లకు అవగాహన
- జిల్లాలో 2.13 లక్షల మంది రైతులు
- మొత్తం 295 మంది డీలర్లు
- ఇప్పటివరకు 277 మందికి యంత్రాల పంపిణీ
- అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే..

జోగిపేట(అందోల్): ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధార్ అనుసంధానం చేస్తోంది. ఇకపై రైతులు ఆధార్ కార్డుతో వెళ్లి వేలి ముద్రలు వేస్తేనే ఎరువులను అందజేస్తారు. ఈ విధానాన్ని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం జనవరి 1 నుంచి అమల్లోకి తీసుకురానుంది. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేసింది. జిల్లాలో 295 మంది

- మిగతా 2లో ▶

సేంద్రియ సాగులో ఇద్దరు రైతులకు అవార్డు



రైతు నరహరిరెడ్డిని సన్మానిస్తున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

సంగారెడ్డి రూరల్: సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు అవార్డులు అందుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, న్యాల్‌కల్ మండలం మాడ్గికి చెందిన రైతు అంజిరెడ్డిని అవార్డులకు ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ రైతులు నరహరిరెడ్డి, అంజిరెడ్డికి అవార్డులను అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేంద్రియ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వైద్యానాథ్, ఏవీజీకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

‘102’తో తల్లీబిడ్డలకు సేవలు



సిబ్బందికి కేక్ తినిపిస్తున్న జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్

సంగారెడ్డి టౌన్: 102 అమ్మ ఒడి వాహనాలతో జిల్లాలో తల్లీబిడ్డలను సురక్షితంగా ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చగలుగుతున్నామని జీవీకే ఈఎంఆర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్ అన్నారు. అమ్మ ఒడి వాహనాలను సంగారెడ్డి జిల్లాలో ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని 102 కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జాన్ షాహిద్ మాట్లాడుతూ గర్భిణులు ఆసుపత్రి సేవలు పొందేందుకు 102 ఉపయోగపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సురేష్‌కుమార్, సిబ్బంది గిరిబాబు, శివుడు, రజినికాంత్, మురాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులకు ఈ-పాస్

▶మొదటిపేజీ తరువాయి

ఎరువుల డీలర్లు ఉండగా ఇప్పటి వరకు 277 మంది డీలర్లకు ఈ-పాస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాలను అప్పగించడంతో పాటు వారికి వాటి వినియోగంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు సైతం నిర్వహించారు. జిల్లాలో 2.13 లక్షల మంది రైతులు ఉన్నారు.

స్టాక్ వివరాల నమోదు..

డిసెంబర్ 25 నుంచి 27వ తేదీ వరకు అన్ని మండలాల్లోని ఎరువుల దుకాణాలకు సరఫరా చేసిన ఈ-పాస్ యంత్రాల్లో ఎరువుల స్టాక్ వివరాలు నమోదు చేశారు. ఈ యంత్రాలను న్యూఢిల్లీలో ఉండే మొబైల్ ఫర్టిలైజర్స్ మేనేజ్‌మెంట్ సిసం సర్వర్‌కు అనుసంధానం చేస్తున్నారు. ఒక్కో ఎరువును 15 వరకు కంపెనీలు ఉత్పత్తి



చేస్తున్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎరువులపై పరోక్షంగా సబ్సిడీ అందజేస్తోంది. ఎరువులపై నగదు బదిలీ చేపట్టాలని భావించినప్పటికీ అది సాధ్యం కాలేదు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ కార్డును తీసుకు వచ్చి వివరాలను నమోదు చేసి వేలి ముద్రలు వేసే పద్ధతి ద్వారా ఎంత మొత్తంలో ఎరువులు అమ్ముడు పోయాయో స్పష్టంగా తెలుస్తుంది. దాని ఆధారంగా ఆయా కంపెనీలకు సబ్సిడీ సొమ్మును చెల్లిస్తారు.

యాసంగిలో 5,930 హెక్టార్లలో వరి సాగు..

యాసంగిలో జిల్లాలో వరి సాగు సాధారణ విస్తీర్ణం 5,635 కాగా, 5,930 హెక్టార్లలో పంటలు పండించేందుకు సిద్ధమవుతున్నట్లు అధికారుల అంచనా. ఈ పంటలకు అవసరమైన యూరియాను ప్రభుత్వం సిద్ధంగా ఉంచింది. ఈసారి ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ-పాస్ యంత్రాలతో రైతులు కచ్చితంగా ఎన్ని ఎరువులు వాడుతున్నారనే విషయం స్పష్టంగా తెలియనుంది. దీంతో కేంద్ర ప్రభుత్వంపై సబ్సిడీ భారం తగ్గి ఎరువుల అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.

అక్రమాలు నిరోధించేందుకే..



జనవరి 1 నుంచి జిల్లాలోని 277 ఎరువుల దుకాణాల్లో ఈ-పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయాలు జరగనున్నాయి. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తమ వెంట ఆధార్ కార్డు తెచ్చుకోవాలి. ఆధార్ వివరాలు నమోదు చేసుకొని వేలి ముద్రలు తీసుకుంటారు. ఇప్పటికే ఈ- పాస్ యంత్రాల్లో దుకాణం, స్టాక్ వివరాలను నమోదు చేయించేదుకు చర్యలు తీసుకున్నాం. జిల్లాలో మొత్తం 295 ఎరువుల దుకాణాలు ఉన్నాయి. మిగిలిన వారికి కూడా రెండు రోజుల్లో యంత్రాలు అందిస్తాం. ఎరువుల విక్రయాల్లో అక్రమాలు నిరోధించేందుకే ప్రభుత్వం ఈ విధానాన్ని చేపడుతోంది.

– శైలజ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి

ఇబ్బందులు తప్పవు



ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ-పాస్ యంత్రాలతో ఎరువులను విక్రయించడం కొంత ఇబ్బందే. మిషన్ ఆన్‌లైన్ ఉంటేనే పనిచేస్తుంది. ప్రింట్ బిల్లు బయటకు రావడానికి కనీసం 2 నుంచి 3 నిమిషాలైనా పడుతుంది. ఫింగర్ ప్రింట్ కూడా తీయాల్సి ఉంటుంది. దీంతో రైతులు ఎక్కువ సేపు నిరీక్షించాల్సి వస్తుంది. మేం మాత్రం ప్రభుత్వం సూచించిన విధంగా విక్రయాలు జరపడానికి సిద్ధంగాఉన్నాము.

– చింతల రాకేష్, ఎరువుల డీలరు, జోగిపేట

మంచి నిర్ణయం



ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. ఎరువుల కొరత లేకుండా ఈ విధానం ద్వారా పంపిణీ చేసే అవకాశం ఉంది. ఎవరి పేర్ల మీద ఉంటే వారే తీసుకువెళతారు కాబట్టి మనకు రావాల్సిన ఎరువులను వేరే వారు తన్నుకుపోయే అవకాశం ఉండదు. ఎరువుల దుకాణం డీలర్లు రైతులకు సహకరించి ఈపాస్ విధానం ద్వారా ఎరువులు పంపిణీ చేయాలి. ఒక్కో రైతుకు ఎన్ని ఎరువులు సరఫరా చేస్తారనే విషయంపై ఇప్పటి వరకు స్పష్టంగా ప్రభుత్వం ప్రకటించలేదు. ఒక్కో రైతుకు ఎకరానికి ఎంత ఇస్తారో ప్రకటించాలి.

– భూమయ్య, రైతు, డాకూరు

ఉద్యోగావకాశాలు కల్పించడంలో సర్కారు విఫలం

టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు యాదగిరి

కొండాపూర్ (సంగారెడ్డి): యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు యాదగిరి విమర్శించారు. కొండాపూర్‌లోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం టీమాస్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం, రైతులకు రుణమాఫీ, ఇంటింటికీ తాగునీరు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వంటి పథకాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువైందన్నారు. ఒకవైపు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు నారాయణ, అసిఫ్, రాంచందర్, ప్రవీణ్, నర్సింలు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు రత్నం



సమావేశంలో మాట్లాడుతున్న రత్నం

ఝరాసంగం (జహీరాబాద్): భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరొందిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఈనెల 3న జిల్లావ్యాప్తంగా విద్యాలయాలు, కార్యలయాల్లో అధికారికంగా నిర్వహించాలని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు రత్నం అన్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. పూలే కారణంగా నేడు సమాజంలో అందరికీ చదువుకునే అవకాశం దొరికిందని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. పూలే జీవితాన్ని పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. పూలే పేరుతో విద్యా ప్రోత్సాహకాలను ఏర్పాటు చేసి బాలికలకు అందజేయాలన్నారు. సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షుడు సంతోష్, మండల ప్రతినిధి మహేష్, సభ్యులు సురేష్, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కోహీర్‌లో చలిపులి

- కనిష్ట ఉష్ణోగ్రతల్లో రాష్ట్రంలోనే మూడోస్థానం
- కోహీర్‌లో 7.8, దిగ్వాల్‌లో 8.3 డిగ్రీలు
- చలికి గజగజ వణికిపోతున్న జనం

కోహీర్(జహీరాబాద్): కోహీర్ మండలాన్ని చలిపులి గజగజ వణికిస్తోంది. రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఆదివారం ఉదయం రాష్ట్రంలోనే మూడో అతితక్కువ 7.8 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది. దిగ్వాల్ ఉష్ణమాపక కేంద్రంలో 8.1 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది. పక్కనే ఉన్న వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటలో 8.3 డిగ్రీలు నమోదై ఆరో స్థానంలో నిలిచింది. మండలంలో కొన్ని రోజులుగా అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాస్తవంగా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయా లేక ఉష్ణోగ్రత నమోదు పరికరంలో సాంకేతిక సమస్యలేమైనా తలెత్తుతున్నాయా అని గణాంకాల సేకరణ అధికారులకు సంశయం కలిగింది. అనుమానం నివృత్తి చేసుకోవడానికి ఆర్సీఓ ప్రసాద్‌రెడ్డి, టెక్నీషియన్ నారాయణ, ఏఎస్ఓ శ్రీనివాస్, వీఆర్వో బాల్‌రాజ్ ఆదివారం ఉదయం 5 గంటలకు కోహీర్ చేరుకొన్నారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉష్ణమాపక యంత్రాన్ని పరిశీలించారు. యంత్రంలో ఎలాంటి లోపం కనిపించలేదు. తమతో తెచ్చిన మరో ఉష్ణమాపక యంత్రంతో పరిశీలించినా ఒకే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో వాస్తవంగానే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్న నిర్ధారణకు వచ్చారు. ఏడబ్ల్యూఎస్ఎస్ గణాంకాల ప్రకారం ఆదివారం ఉదయం 6 గంటలకు రాష్ట్రంలోని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం గిన్నెధారి గ్రామంలోని ఉష్ణమాపక కేంద్రంలో 6.6 డిగ్రీల అతితక్కువ ఉష్ణోగ్రత నమోదైంది. కామారెడ్డి జిల్లా బిక్కునూర్ 7.7 డిగ్రీలతో రెండో స్థానంలో నిలిచింది. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ 8 డిగ్రీలతో నాలుగో స్థానంలో ఉంది. కోహీర్ మండలంలో రాష్ట్ర స్థాయిలోనే తక్కువ ఉష్టోగ్రతలు నమోదవడంపై సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



కోహీర్‌లో ఉష్ణమాపక పరికరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

క్యాలెండర్ ఆవిష్కరణ

కొండాపూర్ (సంగారెడ్డి): సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3ను జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత సాధించడానికి, బాలిక విద్యను ప్రమోట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. ‘ఆడపిల్లలను పుట్టనిద్దాం– బతుకనిద్దాం, ‘చదువును చదవనిద్దాం– ఎదగనిద్దాం’ అనే నినాదాలతో అన్ని ప్రాంతాల్లో మహిళ సదస్సులు నిర్వహించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి విద్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు శ్రీనివాస్‌రావు, కాశినాథ్, అశోక్, వీరారెడ్డి, పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

ఇద్దరిపై కేసు నమోదు

మెదక్‌రూరల్: బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసిన సంఘటన మెదక్ మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. మెదక్ టాస్క్‌ఫోర్స్ సీఐ కృష్ణ కథనం ప్రకారం... డిసెంబర్ 31 దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారే విశ్వసనీయ సమాచారం మేరకు మండల పరిధిలోని పాతూర్, శమ్నాపూర్ గ్రామాల్లో బెల్టుషాపులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. కేసులు నమోదు చేశారు. పట్టుబడిన బెల్టుషాపు నిర్వాహకులను మెదక్ సీఐ గోపాల్‌కు అప్పగించారు. అక్రమ మద్యం విక్రయాలపై ప్రజలు సమాచారం ఇవ్వాలని కోరారు.

కల్లు సీసాలో బల్లి వచ్చిందని ఆందోళన

రామాయంపేట(మెదక్): రామాయంపేట మండలం అక్కన్నపేటలోని ఓ కల్లు దుకాణంలో కల్లుసీసాలో చనిపోయిన బల్లి వచ్చిందని ఆరోపిస్తూ గ్రామస్తులు కొందరు ఆదివారం ఆందోళనకు దిగారు. ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఎక్సైజ్ ఎస్ఐ యాదగిరి కల్లు దుకాణం వద్దకు వెళ్లి శాంపిల్ సేకరించారు. శాంపిల్‌ను టెస్టింగ్ నిమిత్తం ల్యాబ్‌కు పంపుతున్నామని చెప్పారు. ఫలితం వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని అన్నారు.

బైక్‌ను ఢీకొన్న ట్యాంకర్ : ఒకరి మృతి

పటాన్‌చెరు టౌన్: ట్యాంకర్ బైక్‌ను ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన అమీన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ బాల్‌రాజు కథనం ప్రకారం... ప్రభాకర్(43) అమీన్‌పూర్ గ్రామ పంచాయతిలో వర్కర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట నుంచి బీరంగూడ వైపు బైక్‌పై వస్తున్నాడు. ఆ సమయంలో బీరంగూడ విజేత సూపర్ మార్కెట్ సమీపంలో వెనుకాల నుంచి రెడ్‌మిక్స్ ట్యాంకర్ బైక్‌ను ఢీకొంది. దీంతో ప్రభాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రభాకర్ మరణించిన్నట్లు డాక్టర్ వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విషం తాగి వ్యక్తి ఆత్మహత్య


శ్రీనివాస్‌రావు మృతదేహం

కొల్చారం(నర్సాపూర్): ఏడేళ్లుగా భార్యాపిల్లలు దూరం కావడం, కోర్టులో విడాకుల కేసు నడుస్తుండటంతో తీవ్ర మనస్థాపానికి గురై ఓ వ్యక్తి విషం తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొల్చారం మండలం అంసాన్‌పల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ పెంటయ్య కథనం ప్రకారం... అంసాన్‌పల్లి గ్రామానికి చెందిన దేవర శ్రీనివాస్‌రావు(42)కు 15 ఏళ్ల క్రితం ప్రసన్నతో వివాహనం చేశారు. వీరికి ఇద్దరు కొడుకులు. ఏడేళ్ల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. భార్య ప్రసన్న ఇద్దరు పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. భర్తకు దూరంగా ఉంటున్న ప్రసన్న విడాకుల కోసం కోర్టులో కేసు వేసింది. ఏడేళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతూ వస్తున్న శ్రీనివాస్‌రావు విసిగి వేశారి తీవ్ర మనస్థాపానికి గురై ఆదివారం ఇంట్లో విషం సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం గమనించిన కుటుంబీకులు అతన్ని మెదక్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుని తండ్రి రామారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

అగ్ని ప్రమాదాలు.. జాగ్రత్తలు

పటాన్‌చెరు టౌన్:


శ్రీధర్‌రెడ్డి
అంశం : అగ్ని ప్రమాదాలు
సంగారెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి

ప్రశ్న : ఉమ్మడి జిల్లాలో ఎన్ని అగ్నిమాపక కేంద్రాలున్నాయి?

జవాబు: ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి, పటాన్‌చెరు, సదాశివపేట్, జహీరాబాద్, జోగిపేట్, నారాయణఖేడ్, మెదక్, నర్సాపూర్, రామాయంపేట్, సిద్దిపేట్, గజ్వేల్, హుస్నాబాద్‌లో అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. నర్సాపూర్, రామాయంపేట్, ఉస్నాబాద్‌లోని కేంద్రాలు ప్రవేట్‌కు సంబంధించినవి.

ప్రశ్న : 2017లో ఎన్ని ప్రమాదాలు జరిగాయి?

జవాబు: సంవత్సరం మొత్తం 1,019 అగ్నిప్రమాదాలు జరిగాయి. అందులో 14 తీవ్రస్థాయిలో, 37 మధ్యస్థాయిలో, 968 చిన్నస్థాయి ప్రమాదాలు ఉన్నాయి.

ప్రశ్న : జిల్లాలో 2017 డిసెంబర్ 30వ తేదీ వరకు జరిగిన అగ్నిప్రమాదాల్లో ఎంత మంది మృతి చెందారు?

జవాబు: జిల్లాలో ఏడాది కాలంగా జరిగిన అగ్ని ప్రమాదాల్లో 26 మంది మృతి చెందారు. ఈ సందర్భంగా 10 మందిని రక్షించాం.

ప్రశ్న : వివిధ అగ్ని ప్రమాదాల్లో ఎంత ఆస్తినష్టం జరిగింది?

జవాబు: సంవత్సర కాలంగా మొత్తం 125 కోట్ల 66 లక్షల 30 వేల రూపాయల విలువ గల ఆస్తి అగ్నిప్రమాదానికి గురైంది. ఇందులో 20 కోట్ల 64 లక్షల ఆస్తి నష్టం జరిగింది. 100 కోట్ల 99 లక్షల ఆస్తినష్టం జరగకుండా అగ్నిమాపక సిబ్బంది కాపాడారు.

ప్రశ్న : జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించారు?

జవాబు: జిల్లాలో ఏడాదిలో 409 అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. ప్రజలను చైతన్యపరిచాం.

ప్రశ్న : అగ్నిప్రమాదాలు జరగడానికి కారణాలు ఏమిటి?

జవాబు: అగ్నిప్రమాదాలు జరగడానికి ముఖ్యకారణం అవగాహన లేకపోవడం. పరిశ్రమల్లో సేఫ్టీకి సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఈ విషయాన్ని తెలియజేశాం.

ప్రశ్న : కొత్తగా అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారా?

జవాబు: కొత్తగా 2018లో దుబ్బాక, పెద్దశంకరంపేట్, జిన్నారం, తుప్రాన్‌లో అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం.

వివాహిత ఆత్మహత్య


అవంతిక(ఫైల్)

దుబ్బాకరూరల్ : అత్తింటివారి వేధింపులను తట్టుకోలేక వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సుభాష్ గౌడ్ కథనం ప్రకారం... ఆకారం గ్రామానికి చెందిన గుంటి అలియాస్ గ్యాదరి అవంతిక(22)ను అత్తమామలు గత కొన్ని రోజుల నుంచి వేధిస్తున్నారు. ఆదివారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అత్తమామల వేధింపుల కారణంగానే ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోట్ రాసింది. మృతురాలి తండ్రి నారాయణ


మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

ఫిర్యాదు మేరకు అత్త కళావతి, మామ ఎల్లయ్యాపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

తాటిపల్లిలో ఎడ్ల అపహరణ

మేళసంగ్యం శివారు రోడ్డుపై ఎద్దు మృతి


మృతి చెందిన ఎద్దు

మునిపల్లి(అందోల్): తాటిపల్లి గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ఎడ్లను దొంగిలించినట్లు బుదేరా ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం మండలంలోని బుస్సారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బుస్సారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ తాటిపల్లి గ్రామంలోని తన మామ దగ్గర ఎడ్లను ఉంచి పిల్లోడి గ్రామంలో పది ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఎప్పటిలాగే ఎడ్లకు మేత వేసి సమీపంలో నిద్రిస్తున్నాడు. తిరిగి వచ్చే సరికి ఎడ్లు కొటంలో లేకపోవడంతో గ్రామంలోని వ్యవసాయ భూముల్లో వెతికాడు. మేళసంగ్యం గ్రామ శివారు రోడ్డులో ఓ ఎద్దు రోడ్డుపై మృతి చెందిన్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి చూశాడు. మృతి చెందిన ఎద్దును చూసి బోరున విలపించాడు. ఒక ఎద్దును దొంగలు ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపారు.

భారీగా వాహనాల తనిఖీలు



హత్నూర(సంగారెడ్డి): మండలంలోని దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భారీగా వాహనాలను తనిఖీ చేశారు. 10 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, సరైన పత్రాలు లేని వాహనదారులు 50 మందిపై కేసులు నమోదు చేశామని సీఐ వెంకటేశం తెలిపారు. తనిఖీల్లో హత్నూర, జిన్నారం ఎస్ఐలు రాజేశ్ నాయక్, శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

భార్యపై కొడవలితో దాడి

మహిళకు గాయాలు


గాయపడిన మంజుల

రాయపోలు(దుబ్బాక): మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని నిలదీసిన భార్యపై భర్త కొడవలితో దాడి చేసి హత్యాయత్నం చేసిన సంఘటన రాయపోలు మండలం రామారంలో చోటు చేసుకుంది. తొగుట సీఐ వెంకటేశం కథనం ప్రకారం... రామారం గ్రామానికి చెందిన రెడ్డమైన లక్ష్మణ్ మరో మహిళతో వివాహేతర సంబంధం నెరపుతున్నాడని ఆదివారం భార్య మంజుల(30) అతన్ని నిలదీసింది. ఇద్దరూ గొడవపడ్డారు. మంజులపై లక్ష్మణ్ కొడవలితో దాడి చేశాడు. మంజుల గదవపై తీవ్ర గాయమైంది. చుట్టుపక్కల వారు విషయాన్ని గమనించి అడ్డుకున్నారు. బాధితురాలు రాయపోలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సీఐ వెంకటేశం సంఘటనా స్థలం వద్ద వివరాలు సేకరించారు. మంజులకు గజ్వేల్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. లక్ష్మణ్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రైలుకింద పడి వ్యక్తి మృతి

జహీరాబాద్ టౌన్: ప్రమాదవశాత్తు రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. వికారాబాద్ రైల్వే ఎస్ఐ వెంకట్‌రావు కథనం ప్రకారం... బిహార్‌కు చెందిన గుర్తుతెలియని వ్యక్తి గుల్‌బర్గాకు వెళ్లడానికి నిర్ణయించాడు. బీదర్ వెళ్లడానికి జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో టిక్కెట్ తీసుకుని నడుస్తున్న రైలు ఎక్కడానికి ప్రయత్నించాడు. ప్రమాదావశాత్తు రైలు కింద పడిపోయాడు. ఆయన కాలు, చేయిపై నుంచి రైలు చక్రాలు వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణానికి చెందిన ముబీన్ పోలీసులకు సమాచారం అందించాడు. ఆ వ్యక్తిని జహీరాబాద్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని మార్చురీలో భద్రపరిచామని ఎస్ఐ వివరించారు.


మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
29.0°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్టర్
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రెసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :
గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ సాధరణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు స్వామి వారిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు: ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4.30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్ధన). 4.30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్ధపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7.30 నిత్యాభిషేకం. రాత్రి 8.30 గంటలలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు: ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10.30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం.

రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్ధన (పవళింపు సేవ)
ఆలయంలో సోమవారం గదుల సమాచారం:
రూ.300 గదులు 52 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 25 ఖాళీగా ఉన్నాయి.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి
ఎం.పోచయ్య ఫోన్: 95537 83488





Padi-Panta

జొన్నలో సస్యరక్షణ చర్యలు

- చీడపీడల నివారణతో అధిక దిగుబడులు
- ఏడీఏ వినోద్‌కుమార్



జహీరాబాద్ టౌన్:

జొన్న రొట్టె ఆరోగ్యానికి చాలా మంచిది. జహీరాబాద్ వ్యవసాయ డివిజన్‌లోని రైతులు జొన్న పంటను అధిక విస్తీర్ణంలో సాగుచేస్తారు. రబీ సీజన్‌లో సాయి జొన్న, నీళ్ల జొన్నను పండిస్తున్నారు. ఇతర పంటల మాదిరిగా జొన్న పంటకు కూడా చీడపీడల బెడద ఉంటుంది. జొన్న పంటకు ఆశించే పురుగులు నివారణ చర్యల గురించి వ్యవసాయ శాఖ ఏడీఏ వినోద్ కుమార్ వివరించారు.


కాండం తొలుచు పురుగు

- కాండం తొలుచు పురుగు పంట సాగుకు 30 రోజుల తర్వాత కోత దశవరకు వస్తుంది.
- ఈ పురుగు ఆశిస్తే ఆకులపై గుండ్రని వరుస రంధ్రాలు ఏర్పాడతాయి.
- లార్వాలు కాండాన్ని తొలుస్తాయి. కాండం చీల్చిచూస్తే ఎర్రని కణజాలం కనిపిస్తుంది.
- ఈ పురుగులు ఆశిస్తే జొన్న కంకి పొట్టు నుంచి బయటకు రాదు. కంకి ఏర్పడినా తాలు గింజలు ఎక్కువగా ఉంటాయి.
- నివారణకు విత్తిన 30–35 రోజులలోపు ఎకరాకు 3 నుంచి 4 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను కాండపు సుడుల్లో వేయాలి. లేదా 2 గ్రాముల క్లోరిపైరిఫాస్ లీటరు నీటి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

మొవ్వుతొలుచు పురుగు

- ఈ పురుగులు జొన్నకు ఆశిస్తే పంట ఎండుతుంది.
- మొవ్వును లాగినప్పుడు సులువుగా ఊడి కుళ్లిపోయిన వాసన వస్తుంది.
- పిలక మొక్కలు అధికంగా వస్తాయి.
- ఈ తెగులు పంట ప్రారంభం నుంచి 30 రోజుల వరకు వస్తుంది. పంటను ఆలస్యంగా విత్తకూడదు. అక్టోబర్ మొదటి వారంలో విత్తిన పంటకు మొవ్వుతొలుచు పురుగు అధికంగా ఆశిస్తుంది.
- నివారణకు విత్తనం నాటేటప్పుడు 1.5 గ్రాముల థయోడికార్బ్ లేదా 1.5 గ్రాముల క్లోరిపైరిపాస్, 2 మి.లీ ల్యామిడా సైహలోత్రిన్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

జొన్న పంట



లద్దె పురుగు

- జొన్న పంటకు లద్దె పురుగు ఉధృతి అధికంగా ఉంటుంది. మొక్కసుడుల్లో ఈ పురుగు చిరిసాయంత్రం సమయంలో ఆకులను తింటుంది.
- ఆకులను కొరికి తినడం వల్ల రెండు రోజుల్లో మొక్కలు మొళ్లుగా మారుతాయి.
- ఆకుసుడుల్లో పురుగు విసర్జనను గుర్తించవచ్చు. నివారణకు వెంటనే 2.5 మి.లీ క్లోరిపైరిపాస్ లేదా ఒక గ్రాము థయోడికార్బ్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

పేను బంక పురుగు

- ఈ పురుగులు జొన్న ఆకుల వెనుక భాగంలో చేరి రసం పీల్చి నష్టం కలుగజేస్తాయి.
- ఈపురుగులు తీపి ద్రావాన్ని ఆకులపై స్రవిస్తాయి. దీంతో ఆకులపై నల్లని బూజు ఏర్పడుతుంది. నివారణకు 2 మి.లీ మిథైల్‌డె మటాన్ లేదా డైమితోయేట్, లేదా మిథైల్‌డై లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.




చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	160	190

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.



మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశివపేట:9705347294
సదాశివపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

సదాశివపేట(సంగారెడ్డి): బెడ బుడగ జంగం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఆదివారం పట్టణంలోని రవీంద్రనగర్ కాలనీలో బెడ బుడగ జంగం హక్కుల దండు మండల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నానన్నారు. బుడగ జంగం ప్రజల కోరిక మేరకు శ్మశన స్థలం కేటాయిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర బెడ బుడగ జంగం వ్యవస్థాపక అధ్యక్షుడు చింతల రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమురి చంద్రయ్య, సహాయ కార్యదర్శి కళ్లెం నగేశ్, జిల్లా అధ్యక్షుడు కళ్లెం రవీందర్‌ల సమక్షంలో మండల అధ్యక్షుడుగా చిత్తారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోడమూరి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బెడ బుడగ జంగ హక్కుల దండు జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెల లాలయ్య సలహాదారులు విభూది రాములు ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కొండాపూర్(సంగారెడ్డి) :మండల పరిధిలోని గంగారం, మందాపూర్ గ్రామాల్లో ఆదివారం బీజేపీ నాయకులు శక్తి కేంద్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ అన్ని వర్గాల వారిని వివిధ కార్యక్రమాల ద్వారా సంఘటితం చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఆయా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ఓటర్ జాబితాలో గ్రామాల్లోని అనేక మంది పేర్ల గల్లంతైనట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు మల్లేశం,కిషన్‌కుమార్, ఆంజనేయులు, మల్లారెడ్డి, రమేష్, రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్, బాలనాథ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మహర్ సైనికుల విజయోత్సవ ర్యాలీకి స్వాగతం

జహీరాబాద్ టౌన్: హైదరాబాద్ నుంచి పూణేకు బయలుదేరిన మహర్ సైనికుల విజయోత్సవ ర్యాలీ ఆదివారం జహీరాబాద్ పట్టణానికి చేరింది. రాహిల్ కిరణ్, శ్యాంల ఆధ్వర్యలో బయలుదేరి పట్టణానికి చేరుకున్న ర్యాలీకి అంబేడ్కర్ కోఆపరేటీవ్ సొసైటీ అధ్యక్షుడు రాంతీర్థం నర్సింలు, కార్యదర్శి దశరథ్, సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు ఆకాష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, నాయకులు రాంచందర్ భీవంశీ, శ్రీనివాస్, శ్రీకాంత్, విష్ణు, రవికాంత్ తదితరులు స్వాగతం పలికారు. 1818 సంవత్సరం జనవరి 1న బ్రిటీష్ సైన్యానికి వ్యతిరేకంగా 500 మంది మహర్ సైనికులు వీరోచితంగా పోరాటం చేసి 2800 సైనికులను హతమార్చి వీరమరణం పొందారు. వారి త్యాగానికి గుర్తుగా ప్రతీ సంవత్సరం జనవరి 1న పూణేలోని కోరేగావ్‌లో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన ర్యాలీకి స్థానిక దళిత సంఘాల నాయకులు స్వాగతం పలికారు.

ఎంత కష్టం

- ఎముకలు కొరికే చలిలో రాత్రంతా జాగారమే
- జోగిపేట జాతీయ రహదారి పక్కనే...
- భోపాల్ కూలీల కష్టాలు అన్నీ ఇన్నీ కావు
- ఇనుప పనిముట్ల తయారీలో మహిళలే కీలకం



జోగిపేటలో ఇనుప చువ్వలను సాగదీసేందుకు సుత్తితో కొడుతున్న మహిళలు

జోగిపేట(అందోల్): ఎముకలు కొరికే చలిలో చంటి బిడ్డలతో కంటి నిండా నిద్ర లేకుండా గడిపారు.. తెల్లారాక పొద్దంతా కష్టం చేశారు.. మళ్లీ తెల్లారితే మరో గ్రామానికి వలస వెళ్లాలి.. ఇలా సంవత్సరంలో వందల గ్రామాలు సంచరిస్తూ పొట్టపోసుకుంటున్నారు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌కు చెందిన సంచార జీవులు. ఇక్కడికి వచ్చిన ఐదు కుటుంబాల్లో చిన్నపిల్లలు సహా 15 మంది సంచార జీవులున్నారు.

శనివారం రాత్రి 7 గంటలకు జోగిపేటలోని జాతీయ రహదారి పక్కన పోస్టాఫీసు దగ్గరలో దిగారు. వస్తూనే వారు రోడ్డు పక్కనే ఎలాంటి గుడారం లేకుండా పడుకోవడానికి ఉపక్రమించారు. రాత్రంతా ఎముకలు కొరికే చలిలో పసిపిల్లలు ఏడుస్తూ ఉండగా నేలపై వాలారు. వెంట తెచ్చుకున్న దుప్పట్లు ఆ చలి నుంచి రక్షించకపోవడంతో రాత్రంతా జాగారమే అయ్యింది. పిల్లలు, పెద్దలు చలికి వణికిపోతూ నిద్రపోకుండానే తెల్లారిపోయింది. ఆదివారం ఉదయం 5.30 గంటల వరకే అందరూ నిద్రలేచారు. రాత్రి అందరూ తిన్నాక మిగిలిన అన్నం ఉదయమే వారంతా తినడం కనిపించింది. వెంటనే వారికి అన్నంపెట్టే కొడవళ్లు, బర్సీలు, కత్తులు, గొడ్డళ్లు తయారీ చేయడంలో నిమగ్నమయ్యారు. ఉదయం 7 గంటల నుంచే వారు పనులకు ఉపక్రమించడంతో దారిన వెళ్లే వారంతా ఆశ్చర్యపోయారు. మహిళలు సైతం ఇనుమును సాగదీయడానికి పెద్ద పెద్ద సుత్తెలతో కొట్టడం కనిపించింది. వాళ్ల పడుతున్న కష్టాన్ని చూసి స్థానికులు సానుభూతిని వ్యక్తం చేశారు.



పనిముట్లను విక్రయిస్తున్న మహిళ

పొట్టతిప్పల కోసం ఊరూరా తిరుగుతాం



మాపై ఆధారపడి ఉన్న పిల్లల పొట్టతిప్పల కోసం జిల్లా, రాష్ట్రం అని చూడకుండా ఊరూరా తిరుగుతూ పనిచేసుకుంటూ బతుకుతున్నాం. మేం తయారు చేస్తున్న ఇనుప పనిముట్ల కొనుగోళ్లు అంతగా లేకున్నా అర్ధాకలితో కాలాన్ని వెల్లదీస్తున్నాం. నాలుగు నెలల క్రితం స్వంత ఊరు నుంచి బయలుదేరి వచ్చాం. ఎక్కడ జాగ దొరికితే అక్కడే నిద్రపోతున్నాం. ఈ ఊరు నుంచి మరో ఊరికి వెళ్లేందుకు అయ్యే రవాణా ఖర్చులే తలకు మించిన భారం అవుతున్నాయి. స్వంత ఊరుకు ఎప్పుడు వెళతామో మాకే తెలియదు.

–ముఖేష్, సంచార జీవి, బోపాల్

సంచార జీవులకు సౌకర్యాలు కల్పించాలి



పొట్టకూటికోసం ఊరూరా తిరిగే మాకు రాత్రిపూట సేదతీరేందుకు ప్రభుత్వం సదుపాయాలు కల్పించాలి. పొద్దంతా కష్టపడి పనిచేస్తే ఆ పనిముట్లు ఒక్కోసారి అమ్ముడవుతాయి. కొన్ని సార్లు ఎవరూ కొనరు. మాకు ఈ వృత్తి తప్ప వేరే ఏ పనీ రాకపోవడంతో దీన్నే నమ్ముకున్నాం. అయినా అన్నింటిని భరించి ముందుకు వెళతాం. ఎలాంటి వసతులు లేకున్నా రోడ్డు పక్కనే పడుకుంటున్నాం. మూడు రోజుల పాటు ఉండి మరో ఊరికి వెళతాం. రాను రాను ఇలాంటి వస్తువుల ఆదరణ కూడా తగ్గిపోతోంది..

–దశరథబాయి, సంచారజీవి, భోపాల్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి

సంగారెడ్డి జోన్: జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గత సంవత్సరాల అనుభవాలతో నూతన సంవత్సరంలో ఆర్థిక ప్రగతిని సాధించడంతోపాటు జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి

సంతోషంగా ఉండాలి

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
మెదక్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బి.సంజీవరావు

జోగిపేట(అందోల్): మెదక్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, అందోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.సంజీవరావు అందోల్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ 2018 నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. గత ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా ప్రజా సమస్యలపై వైఎస్సార్ సీపీ తరపున ఆందోళన కార్యక్రమాలను చేపడుతూ పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. జిల్లా వైఎస్సార్ సీపీ యువత విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బాగయ్య, మండల శాఖ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జీ.శంకర్, జిల్లా నాయకులు ప్రవీణ్‌కుమార్, నాయకులు గురుప్రసాద్‌లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



బి.సంజీవరావు

సంఘటితమైతేనే సమస్యల పరిష్కారం

హెచ్‌ఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఈశ్వర్‌ప్రసాద్

జహీరాబాద్ టౌన్: పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులంతా సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఈశ్వర్‌ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని గాంధీనగర్ సమీపంలో ఏర్పాటు చేసిన ముంగి పరిశ్రమ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల యాజమన్యాలు కార్మికుల శ్రమను దోపిడీ చేయాలని చూస్తుంటాయన్నారు. దోపిడీ నుంచి బయటపడడానికి కార్మిక చట్టాలు ఉన్నాయన్నారు. కార్మికులంతా ఐకమత్యంగా ఉంటూ సమస్యలపై పోరాటం చేసినప్పుడే చట్టాలు చుట్టాలవుతాయన్నారు. లేకుంటే యాజమాన్యాల వేధింపులు తప్పవన్నారు. ముంగి పరిశ్రమ యాజమాన్యం కార్మికుల ముక్కు పిండి పనితీసుకుంటోందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ అబ్దుల్లా, హెచ్‌ఎంఎస్ నాయకుడు గోవర్ధన్, అబ్దుల్‌హై, సలీం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈశ్వర్‌ప్రసాద్


సాగుకు సింగూర్ జలాలు

- రైతుల పంటలకు గిట్టుబాటు ధర
- రైతు అధ్యయన కమిటీ జిల్లా చైర్మన్ బీరయ్య యాదవ్ డిమాండ్

మునిపల్లి(అందోల్): స్థానికులకు సింగూర్ జలాలను సాగుకు ఇవ్వాలని రైతు అధ్యయన కమిటీ జిల్లా చైర్మన్ బీరయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మగ్దుంపల్లి గ్రామంలో రైతు అధ్యయన యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్టులో ముంపునకు గురైన రైతుల భూములకు పరిహారం మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పత్తితోపాటు ఆయా పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పత్తిని ప్రారంభంలో రూ.3.340లకే సీసీఐ కొనుగోలు చేస్తుందని చెప్పడంతో రైతులు సీసీఐకి అమ్ముకున్నారన్నారు. ప్రస్తుతం నెల రోజులకే పత్తి ధర అమాంతం సుమారు రూ. 5300కు పెరగడంతో సీసీఐకి అమ్ముకున్న రైతులు ఆందోళన చెందుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మగ్దుంపల్లి, లింగంపల్లి గ్రామాల సరిహద్దులో సుమారు 600 ఎకరాల భూమి ఎస్‌ఈజెడ్ పేరిట నిరుపయోగంగా ఉందని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు భూములు లేని రైతులకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జేఏసీ ఉద్యోగుల సంఘం చైర్మన్ ఎస్వీ మల్లికార్జున్, డివిజన్ కన్వీనర్ తుల్జారెడ్డి, మునిపల్లి మండల కన్వీనర్ రమేశ్ యాదవ్, నీలిదండు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కామగల్ల రమేశ్, సంగమేశ్వర్, ఈశ్వర్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.


మద్యం దుకాణాలు తనిఖీ

నారాయణఖేడ్: జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రయ్య ఆదివారం నారాయణఖేడ్ ప్రాంతంలో పలు మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. ఇటీవల బీజేపీ నాయకులు కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. దీంతో స్పందించిన ఈఎస్ సర్కిల్ పరిధిలోని పలు మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. దీంతోపాటు మద్యం విక్రయాలు, బెల్టు షాపులపై ఆరా తీశారు. ఆయన వెట సీఐ మహేష్, ఎస్ఐ సూర్యప్రకాష్, కిరణ్‌కుమార్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.

పట్టాలెక్కని పల్లె ప్రగతి



నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్‌ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.

కేటాయింపులు ఉన్నా..


రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..

హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..


రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్థంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.



రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజిపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజిపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంటలో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.

మూడు ముళ్ల బంధానికి మున్నెన్నడూ లేని కష్టమొచ్చింది. జీవితకాలం కొనసాగాల్సిన వైవాహిక బంధం బలహీనమైపోతోంది. ఏ గొడవొచ్చినా పరిష్కరించే కుటుంబ పెద్దలు కరువయ్యారు. ఒకప్పటి లాగా గుట్టుగా సాగాల్సిన సంసారం మూణ్నాళ్లకే వీధిన పడుతోంది. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు పెరిగి దాంపత్య జీవితం దారి తప్పుతోంది. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకొని జీవిత కాలం కలిసిమెలసి ఉండాల్సిన దంపతులు విడిపోతున్నారు. అనుమానం, అవగాహనా లేమి, ఒకరిపై మరొకరికి ప్రేమ లేకపోవడం, వివాహేతర సంబంధాలకు తోడు.. సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్, ఫేస్‌బుక్, వాట్సాప్ చాటింగ్‌లు సైతం కాపురాల్లో చిచ్చుపెడుతున్నాయి. ఏ కారణం వల్ల జంటలు విడిపోయినా అది తప్పని వైవాహిక జీవితపు గొప్పదనాన్ని చాటిచెప్పుతూ.. భార్యాభర్తలు పరస్పర అవగాహన, ప్రేమ కలిగి ఉండాలని.. అనుమానాలను దూరం పెట్టాలని, సర్దుకొని పోతేనే సంసారం సాగుతుందని తెలియజెప్పి వారి బంధం బలంగా ఉండేందుకు కృషి చేస్తోంది 'కుటుంబ సలహా కేంద్రం'.. మీ బంధం బలహీనమైతే దానికి బలమైన పునాదులు వేసేందుకు రెడీగా 'కుటుంబ సలహా కేంద్రం' ఉందన్న విషయాన్ని మరవొద్దని చెబుతోంది.

బంధం బలంగా..


కౌన్సెలింగ్ ఇస్తున్న నిర్వాహకులు (ఫైల్)

- క్షణికావేశంలో దూరమవుతున్న దంపతులు
- ఇద్దరి మధ్య మనస్పర్థలు
- క(న)ష్టాలపాలవుతున్న బాధితులు
- కౌన్సెలింగ్‌తో ఏకం చేసేందుకు యత్నిస్తున్న 'కుటుంబ సలహా కేంద్రం'

గజ్వేల్‌రూరల్: మన జీవితంలో టీవీలు, సెల్‌ఫోన్, ఇంటర్నెట్ల వినియోగం ఓ భాగమైపోయింది. వీటి వినియోగం వల్ల మేలు జరుగుతున్నప్పటికీ అనర్థాలు సైతం అదే స్థాయిలో ఉంటున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. వీటి వ్యామోహంలో చదువుకున్న యువత, గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థికంగా ఎదగాలనే ఆకాంక్షతోపాటు జల్సాలకు అలవాటు పడి కుటుంబ సభ్యుల్లో ప్రేమానురాగాలు తగ్గి క్షణికావేశంలో... విచక్షణ కోల్పోయి చేసే పనుల వల్ల ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయి.

మూడు ముళ్లు.. ఏడడుగులు.. భాజా బజంత్రీలు, వేద మంత్రాల సాక్షిగా ఏకమై అన్యోన్య దాంపత్యానికి ప్రతీకగా నిలవాల్సిన భార్యాభర్తలు చిన్నపాటి మనస్పర్థలు, అపర్థాలు, అపోహలతో వారి దాంపత్య జీవితం మున్నాళ్ల ముచ్చటగా మార్చుకుంటున్నారు. దీనికి ముఖ్య కారణం భార్యాభర్తల మధ్య ప్రేమానురాగాలు కరువై సఖ్యత లేకపోవడమే.

దాంపత్య జీవితానికి బీటలు

గ్రామాల్లో, పట్టణాల్లో గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి... అన్నాదమ్ములు, భార్యాభర్తల మధ్య ఎలాంటి సమస్య తలెత్తినా ఇంటి పెద్ద పరిష్కరించేవారు. కానీ ఇప్పుడు పెళ్లయిన కొన్నాళ్లకే ఉమ్మడి కుటుంబంలో ఇమడలేక భార్యాభర్తలు వేరుపడి వైయక్తిక కుటుంబంగా మారుతున్నారు. అలా వేరుగా వచ్చిన భార్యాభర్తల్లో మనస్పర్థలు, అవగాహన లోపంతో చిన్నపాటి సమస్యలకు కూడా పెద్దగా ఫీలవుతూ సతమతమవుతున్నారు. దీంతో విడిపోవడం దాకా నిర్ణయం తీసేసుకుంటూ జీవితాలను దారి మళ్లించుకుంటున్నారు.

పెరిగిపోతున్న 'ఇగో'యిజం

చదువుకున్న యువతలో అహం పెరిగిపోయి జల్సాలకు అలవాటు పడడం.. చదువు, సంపాదనలో తానేం తక్కువా అన్నట్లు వ్యవహరించడం... సెల్‌ఫోన్, ఇంటర్నెట్, ఇల్లీగల్ కాంటాక్ట్స్(వివాహేతర లైంగిక సంబంధాలు), మద్యపానం వంటివాటి మత్తులో ఎంతో మంది తమ జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, క్షణికావేశం వల్ల తలెత్తే అనర్థాలు ఎంతో దూరం తీసుకెళ్తున్నాయి. దీంతో వారి పిల్లలు అనాథలుగా మారి తల్లిదండ్రుల ప్రేమకు దూరమవుతున్నారు.ఇలాంటి వారిని కౌన్సెలింగ్ ద్వారా ఏకం చేసేందుకు కృషి చేస్తోంది 'కుటుంబ సలహా కేంద్రం'...


గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం (ఫైల్)

చిన్న సమస్యలతో భార్యాభర్తల మధ్య విద్వేషాలు పెరిగి దాంపత్య జీవితానికి దూరమవుతున్న వారికి కుటుంబ సలహా కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చి వారిని ఏకం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళా శిశు సంక్షేమశాఖ, సాంఘీక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల ఆధారంగా కుటుంబ సలహా కేంద్రాలు కొనసాగుతున్నాయి. దీని ఆధ్వర్యంలో ఉమెన్, మేల్ కౌన్సిలర్లు మనస్పర్థలతో విడిపోయిన జంటలను ఏకం చేసేందుకు కౌన్సెలింగ్ ఇస్తుంటారు.

గజ్వేల్‌లోని కుటుంబ సలహా కేంద్రం పరిష్కరించిన కేసులు

మహిళా శిశు సంక్షేమశాఖ, సాంఘీక సంక్షేమ మండలి సహకారం తో గజ్వేల్ పట్టణంలోని ఆంధ్రాబ్యాంకు సమీపంలో 'విజన్ ఎన్జీఓ స్వచ్ఛంద సంస్థ' ఆధ్వర్యంలో 2012లో కుటుంబ సలహా కేంద్రం ఏర్పాటైంది. రాష్ట్ర వ్యాప్తంగా 40 కుటుంబ సలహా కేంద్రాలు ఉండగా.... గజ్వేల్‌లో ఉన్న ఈ కేంద్రం ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో 516 కేసులను పరిష్కరించారు. అయితే ప్రస్తుత 2017లో ఇప్పటి వరకు 68 కేసులు పరిష్కరించినట్లు నిర్వాహకుడు కైలాష్ పేర్కొన్నారు.

గ్రామైక్య సంఘాలు, పోలీసుల సహకారంతో..

గ్రామైక్య సంఘాలు, పోలీసుల ద్వారా ఈ సెంటర్లలో ఎంఎస్‌డబ్ల్యూ చేసిన కౌన్సిలర్లతో దూరమవుతున్న జంటలకు కౌన్సెలింగ్ ఇప్పిస్తారు. ఇటీవలి కాలంలో మనస్పర్థలు, అపనమ్మకాలు, సెల్‌ఫోన్, ఇల్లీగల్ కాంటాక్ట్స్, వరకట్నం వేధింపుల వంటి సమస్యలతో దూరమవుతున్న జంటలు ఎక్కువగా ఉంటున్నాయని, వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఏకం చేస్తున్నామని చెబుతున్నారు.

క్షణికావేశంలో మాటామాట పెరిగి తీసుకున్న నిర్ణయాలతో భార్యాభర్తల మధ్య అగాధం ఏర్పడడం వల్ల వారి పిల్లలు ఎక్కువగా నష్టపోయే ప్రమాదముందని చెబుతున్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఉన్నా, ఎవరో ఒకరు (వివాహేతర సంబంధం)ఇతరులతో వెళ్లిపోవడం వల్ల పిల్లలు వారి ప్రేమను కోల్పోవడంతో పాటు అనాథలుగా మారుతున్నారు. దూరమవుతున్న జంటలకు పెద్దల సమక్షంలో పంచాయితీలు, పోలీసు కేసుల వరకు వెళ్లినటువంటి వారికి ఈ కేంద్రాలలో కేసులు, కోర్టుల చుట్టూ తిరగడం వల్ల అయ్యే ఖర్చు, కోల్పోతున్న జీవితం, భార్యాభర్తల బంధం, విడిపోవడానికి గల కారణాలను తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ కేంద్రాలకు వచ్చే కేసులలో ఎక్కువ ఒకటీ రెండుసార్ల కౌన్సెలింగ్‌తోనే పరిష్కారం అవుతున్నట్లు గజ్వేల్ కుటుంబ సలహా కేంద్రం, విజన్ సంస్థ నిర్వాహకుడు కైలాష్ తెలిపారు. అంతేగాకుండా గ్రామీణ ప్రజలకు, మహిళా సంఘాలలో సమావేశాలు నిర్వహిస్తూ కుటుంబ సలహా కేంద్రం ఉన్నట్లు తెలపడంతోపాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

విభేదాలకు కారణాలు..

దాంపత్య జీవితంలో భార్యాభర్తల మధ్య సమన్వయం లేకపోవడం, ఒకరినొకరు అర్థం చేసుకోకపోవడం, అనుమానాలకు తావివ్వడం, ఇతరుల మాటలు నమ్మి మోసపోవడం, కట్న కానుకల విషయంలో తగాదాలు, ఆధిక్యత కోసం పోటీ పడటం, నిరక్షరాస్యత, అవగాహన లోపం, మూఢనమ్మకాలు, అపోహలు, ఆచార వ్యవహా రాలు, వివాహేతర సంబంధాలతో తలెత్తే వివాదాల కారణంగా జం టలు దూరమవుతున్నా యి.

అలా కా కుండా భార్యాభర్తల మధ్య ఎటువంటి విభేదాలు, అనుమానాలకు తావులేనప్పుడే దాంపత్య బంధం నూరేళ్లు కొనసాగుతుంది.

చిచ్చు పెట్టిన సెల్‌ఫోన్..

అమ్మాయిది వర్గల్ మండలంలోని ఓ గ్రామం. ఆమె 10వ తరగతి వరకు చదువుకుంది. గజ్వేల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న అబ్బాయితో పెళ్లైంది. వీరు రెండేళ్లు బాగానే ఉన్నారు. భర్త స్నేహితుడొకరు ఆమెతో తరచూ ఫోన్‌లో మాట్లాడేవాడు. దీంతో భర్తకు అనుమానం కలిగింది. భార్య కాల్ లిస్ట్ చెక్ చేసి ఆమె తన స్నేహితుడితో మాట్లాడుతున్నట్లు గుర్తించాడు. అనుమానానికి మరింత బలం చేకూరి గొడవలు తలెత్తాయి. దీంతో అమ్మాయిపై చేయి చేసుకున్నాడు. ఆమె చనిపోతానని బెదిరిస్తూ ఇంట్లో నుంచి చుట్టాల ఇంటికి వెళ్లిపోయింది. దీంతో అతడు అత్తామామలకు సమాచారం అందించాడు. వారు అమ్మాయిని ఇంటికి తీసుకువెళ్లారు. భార్యను తీసుకువెళ్లడానికి భర్త రాగా పెద్ద మనుషుల మధ్య మాట్లాడిన తర్వాతే పంపిస్తామని అత్తింటివారు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఓ సారి అతడిని బావమరుదులు కొట్టడంతో విభేదాలు తలెత్తాయి. గ్రామ మహిళా సంఘాల ద్వారా సమాచారం అందుకున్న గజ్వేల్‌లోని కుటుంబ సలహా కేంద్రం ప్రతినిధులు 15 రోజుల వ్యవధిలో రెండు కుటుంబాలవారిని వేర్వేరుగా పిలిపించారు. పెళ్లి.. జీవితం అంటే ఏమిటి.. భార్యాభర్తల మధ్య వచ్చిన తగాదాలకు కారణాలను తెలియజేశారు. నీ స్నేహితుడే దీనికి కారణం.. నిన్నే మోసం చేయాలని చూశాడని, తప్పు నీవైపునే ఉంది కాబట్టి.. పీడకలలా మరచిపోవాలని సూచనలివ్వడంతోపాటు కౌన్సెలింగ్ నిర్వహించి ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. 6 నెలలుగా వీరు పటాన్‌చెరులోని ఓ ప్రాంతంలో వేరు కాపురం పెట్టి బాగానే ఉంటున్నారు.

మానసిక వేధింపులతో...

తొగుట మండలానికి చెందిన అబ్బాయికి గజ్వేల్ మండలానికి చెందిన అమ్మాయితో రెండేళ్ల క్రితం పెళ్లి జరిగింది. వీరికి పిల్లలు లేరు. అబ్బాయి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో మొదట్లో బాగానే ఉన్నా.. తర్వాత అమ్మాయిని మానసికంగా వేధించడం ప్రారంభించాడు. ఈ క్రమంలో అమ్మాయి పుట్టింటికి వెళ్లిపోయింది. అబ్బాయి తల్లిదండ్రులు వెళ్లినా అమ్మాయిని పంపించలేదు. ఈ విషయం కుటుంబ సలహా కేంద్రానికి అందడంతో రెండు కుటుంబాల సభ్యులను పిలిపించారు. ఈ సందర్భంలో అబ్బాయి మానసిక ప్రవర్తన బాగా లేదని, అమ్మాయికి అతడి నుంచి ప్రాణహాని ఉందనే అనుమానం ఆందోళన కలిగిస్తోందని ఆమె తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో రెండు కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందులతో అబ్బాయి డిప్రెషన్‌కు గురయ్యాడని, ఆసుపత్రిలో చికిత్స చేయించాలని సూచించారు. అతడికి చికిత్స పూర్తయిన తర్వాత అమ్మాయిని పంపించేలా చర్యలు తీసుకుంటామని నచ్చజెప్పారు. రెండు నెలల ట్రీట్‌మెంట్ తర్వాత అబ్బాయిలో కొంత మార్పు వచ్చింది. దీంతో పెద్ద మనుషుల సమక్షంలో ఈ జంటను కలిపారు. ఈ జంట మూడు నెలలుగా వేరుగా ఉంటోంది.

భార్యాభర్తలిద్దరూ సమానమే



బండికి రెండు చక్రాలు ఎలానో... భార్యాభర్తలనేది కూడా అలానే కలిసుండాలి. మా వద్దకు వచ్చే జంటలకు విడిపోవడం వల్ల కలిగే నష్టాలు, కలిసుండడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను వివరిస్తున్నాం. భార్యాభర్తల బంధంపై కౌన్సెలింగ్ ఇస్తున్నాం. జల్సాలకు అలవాటు పడి, వివాహేతర సంబంధాలతో ఎక్కువగా దూరమవుతున్నారు. వారిలో మార్పును తీసుకువస్తూ ఒక్కటయ్యే విధంగా కుటుంబ సలహా కేంద్రం ద్వారా అవగాహన కల్పిస్తున్నాం.

– కైలాష్, కుటుంబ సలహా కేంద్రం నిర్వాహకుడు,

క్షణికావేశంతో దూరమవుతున్నారు

భార్యాభర్తలు చిన్న సమస్యకు క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో అనర్థాలు జరుగుతాయి. అలా కాకుండా ఒకరిపై మరొకరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. జీవితం ఎంతో విలువైనది. అపోహలు, విభేదాలకు తావులేకుండా భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇస్తున్నాం. అదే విధంగా గృహహింస, వరకట్న నిరోధక చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం.

– రాధ, కౌన్సిలర్

గ్రామాల్లో ప్రచారం



చిన్నపాటి సమస్యలు, తగాదాలతో దూరమవుతున్న జంటలకు కలిగే నష్టాలపై వివరిస్తున్నాం. సమస్య ఎటువంటిదైనా పరిష్కరించుకునే అవకాశముంటుంది. భార్యాభర్తల మధ్య సయోధ్య కుదిరితేనే జీవితం ముందుకు సాగుతుంది. దీనికోసం గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి భార్యాభర్తల బంధంపై అవగాహన కల్పిస్తున్నాం.

– రవి, కౌన్సిలర్

- స్వాగతం విభిన్నం... వేడుక వైవిధ్యం
- బేకరీలు, మాంసం దుకాణాల్లో గిరాకీ
- మద్యం షాపుల్లో మందుబాబుల సందడి
- కొత్త దుస్తులు.. రెస్టారెంట్ల ఘుమఘుమలు
- రంగవల్లులు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- శుభాకాంక్షల పేరుతో 'ఫ్లెక్సీ'ల్లో ప్రచారం

కొత్త పుంతలు


బొకేలతో పూల వ్యాపారులు


కేక్‌లు, కూల్ డ్రింకులతో ప్రత్యేక కౌంటర్లు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి : ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా వేడుకలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఆధునికత, సంప్రదాయం కలబోతగా కొత్త సంవత్సరానికి వినూత్న రీతిలో స్వాగత సన్నాహాలు జరిగాయి. సాంకేతికతను కూడా జోడించి న్యూ ఇయర్ వేడుకల్లో నయా జోష్ నింపేందుకు యువత ఉవ్విళ్లూరింది. ఆహారం, దుస్తులు, మద్యం, సంగీతం.. ప్రస్తుత వేడుకల్లో కీలకంగా మారగా.. రంగవల్లులు, గృహాలంకరణ, ప్రత్యేక పూజలతో సంప్రదాయ రంగులు అద్దే ప్రయత్నమూ జరిగింది. నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా అంతా మునిగితేలిన వేళ.. కొత్త సంవత్సరం స్వాగత సంరంభాలను కళ్లకు కట్టే ప్రయత్నం ఇది.

గ్రీటింగ్ కార్డులు, పరస్పర అభివాదాలు, ఆలింగనాల నడుమ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే సన్నివేశం ఇప్పటికే కనుమరుగైంది.. న్యూ ఇయర్ వేడుకల్లో కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. పట్నం, పల్లె తేడా లేకుండా అన్ని చోట్లా ఒకే విధమైన వాతావరణం కనిపిస్తోంది. న్యూ ఇయర్ షాపింగ్ సంస్కృతి క్రమంగా విస్తరిస్తోంది. గతంలో పండుగల సందర్భాలకే పరిమితమైన దుస్తుల కొనుగోలు వ్యవహారం ప్రస్తుతం న్యూ ఇయర్ సందర్భంగా మండల కేంద్రాలు, గ్రామాలకు కూడా పాకింది. కొత్త సంవత్సరంలో కొత్త దుస్తులు ధరించాలని కోరుకుంటున్న యువత జీన్స్, టీ షర్టు, ట్రెండీ దుస్తులపై మక్కువ చూపుతూ షాపింగ్ చేస్తోంది. బర్త్ డేలకు పరిమితమయ్యే తరగతుల వారూ డిసెంబర్ 31 అర్ధరాత్రి కేక్ కట్ చేసే సంప్రదాయానికి అలవాటు పడుతున్నారు. దీంతో బేకరీలు న్యూ ఇయర్ సందర్భంగా వెరైటీ కేక్‌లు, పేస్ట్రీలు, బర్గర్లు, పిజ్జాలు, కుకీస్ పేరిట కొత్త కొత్త తినుబండారాలను ప్రత్యేక ఆఫర్ల పేరిట అమ్మకాలు సాగిస్తున్నాయి. ఫ్రీ ఆఫర్ పేరిట కూల్ డ్రింక్‌లను ఉచితంగా బేకరీ ఐటమ్స్‌తోపాటు ఇస్తున్నాయి. చికెన్ సెంటర్లు, మటన్ షాప్‌లు తాత్కాలిక ఔట్‌లెట్లను ఓపెన్ చేసి.. 'న్యూ ఇయర్' జోష్‌ను సొమ్ము చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నాయి. హోటళ్లు, రెస్టారెంట్లు మాంసాహార వంటకాలతో స్పెషల్ రెసిపీలను సిద్ధం చేసుకున్నాయి. రొట్టెలు, కబాబ్‌లు, మాంసాహారం పార్శిళ్లకు వందల సంఖ్యలో ఆర్డర్లు ఉండటంతో స్పెషల్ కౌంటర్ తెరిచినట్లు సంగారెడ్డిలోని ఓ రెస్టారెంట్ యజమాని తెలి పారు. పెళ్లిళ్లు, పేరంటాల్లో వండి వడ్డించే వంటల పార్టీలు కూడా న్యూ ఇయర్ కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాయి. మద్యం ప్రియులకు మాత్రం న్యూ ఇయర్ జోష్ మూడు రోజుల ముందే మొదలైనట్లు అమ్మకాలు సూచిస్తున్నారు. మూడు నెలల క్రితం లా టరీలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వైన్ షాప్ ఓనర్లు 'న్యూ ఇయర్' జోష్‌తో గల్లా నిండుతుందని లెక్కలు వేసుకున్నారు.


రంగుల కొనుగోలు

వేడుకల్లో యూత్ టాప్..!

యూత్ కేంద్రంగానే న్యూ ఇయర్ స్వాగత సన్నాహాలు జరుగుతున్నాయి. మద్యం, బాణాసంచా, డీజే మ్యూజిక్, బైక్ రైడింగ్ యూత్ న్యూ ఇయర్ వేడుకల ప్రాధాన్యాల్లో అగ్రస్థానంలో ఉన్నాయి. గ్రీటింగ్ కార్డులు, ఎస్ఎంఎస్‌లు, ఎంఎంఎస్‌లకు కాలం తీరిపోయి.. ప్రస్తుతం వాట్సాప్, ఫేస్‌బుక్ పోస్టింగుల్లో సెల్ఫీలు, క్రియేటీవ్ మెసేజ్‌లు పంపేలా మెదడుకు పదును పెట్టారు. ప్రచార ఆర్భాటం కోరుకునే రాజకీయ నాయకులు, యూత్ లీడర్లు, ఔత్సాహికులు న్యూ ఇయర్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, చెక్‌పోస్టులు, పెట్రోలింగ్‌తోపాటు సెక్షన్ 30 పేరిట పోలీసు శాఖ యూత్ న్యూ ఇయర్ జోష్‌ను కట్టడి చేస్తామని ప్రకటించింది.

పూలు, రంగులకు గిరాకీ

కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు యువతులు, మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దేందుకు అవసరమైన రంగులు కొనుగోలు చేశారు. బంతి, చామంతి పూలకు కూడా ఎక్కువ గిరాకీ ఉన్నట్లు పూల వ్యాపారులు చెప్తున్నారు. బొకే సంస్కృతి కూడా విస్తరించడంతో వివిధ ధరల్లో అందుబాటులోకి తెచ్చారు. దీపావళి తరహాలో రంగుల విద్యుద్దీపాలు (చైనీస్ లైట్లు) కొనుగోలుకు కూడా మహిళలు ఆసక్తి చూపుతున్నారు. పూలు, విద్యుద్దీపాలతో అలంకరించడంతో పండుగ శోభ కనిపించేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వైకుంఠ ఏకాదశి తరహాలో మరోమారు కొత్త సంవత్సరంలో ప్రత్యేక పూజలకు ఆలయాలు ఏర్పాట్లు చేశాయి. ఝరాసంగం కేతకీ సంగమేశ్వరాలయం, బీరంగుట్ట మల్లికార్జున స్వామి ఆలయం, సంగారెడ్డి వైకుంఠపురం దేవాలయాల్లో రద్దీని తట్టుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే కుటుంబాలు తోటలు, రిజర్వాయర్ల వద్ద వన్ డే పిక్నిక్‌కు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి.

సంతోషించేవారు. నేడు వాటన్నింటికి గుడ్‌బై చెబుతున్నారు. కాలం అతి వేగంగా మారిపోయింది. మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి యువతలో నూ మార్పులు వస్తున్నాయి. ప్రపంచంలో నే ఎక్కువ ప్రాధాన్యత కలిగి ఉన్న పండుగలా న్యూఇయర్‌ను జరుపుకుంటుంటారు. సం వత్సరం చివరి రోజు డిసెంబర్ అర్ధరాత్రి 12గటల నుంచి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబరాలు జరుపుకుంటున్నారు. అయితే నేటి యువత అనుకున్న సమయానికి తమ ఆత్మీయుల కు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

పలు రకాలుగా శుభాకాంక్షలు

చేతిలో ఒక స్మార్ట్ ఫోన్.. అందులో నెట్ బ్యాలెన్స్ ఉంటే చాలు సోషల్ మీడియాలో ఉంది. అదే విధంగా తమ దూరంగా ఉన్న ఆత్మీయులకు ప్రత్యేకంగా వీడియో కాల్ చేసి నేరుగా చూస్తూ, మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. అంతే కాకుండా సంవత్సర కాలంలోని ఫొటోలను సెలక్ట్ చేసుకుని వాటిని వీడియోగా మార్చి బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో శుభాకాంక్షలు తెలుపుతున్నారు. గ్రీటింగ్ కార్డుల స్థానాలను అరచేతిలోని స్మార్ట్‌ఫోన్లు ఆక్రమిస్తున్నాయి. వాట్సాప్, టెలిగ్రామ్, స్కైప్‌లతో ఇంటర్నెట్‌లలో కబుర్ల జోష్ పెరిగింది. డిసెంబర్ 31 రాత్రంతా సెల్‌ఫోన్లు వదల లేదు జనం. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆన్‌లైన్లో, సోషల్ మీడియాలో పోటీపడుతూ శుభాకాంక్షలు చెప్పేసుకున్నారు.

- వేదికవుతున్న సెల్‌ఫోన్
- ఇంటర్నెట్
- వాట్సాప్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్, ఇన్‌స్ట్రాగామ్, బ్రోడ్‌కాస్ట్, ట్విట్టర్
- ముందుగానే ప్రారంభమైన శుభాకాంక్షల పరంపర
- తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి గ్రీటింగ్స్


శుభాకాంక్షలు @ ఆన్‌లైన్

ఝరాసంగం(జహీరాబాద్): నూతన సంవత్సర వస్తోందంటే తమ స్నేహితులకు, బంధువులకు, మిత్రులకు ఏ విధంగా శుభా కాంక్షలు తెలపాలని ఆలోచించేవారు. వారం రోజుల ముందుగానే గ్రీటింగ్ కార్డుల కొనుగోళ్ల సందడి మొదలయ్యేది. కొనుగోలు చేసిన కార్డులపై తమ పేర్లను రాసి ఆత్మీయులకు అందించి, శుభాకాంక్షలు తెలిపేవారు. తమకు వచ్చిన కార్డులను తీసి గుర్తుగా భద్రపర్చుకునేవారు. ఖాళీ సమయాల్లో వాటిని చూస్తూ సంతోషించేవారు.

అనుకుంటోంది నేటి యువతరం. పండుగ ఏదైనా సోషల్ మీడియాను ఎక్కువగా వినియోగిస్తున్నారు. అందులో భాగంగా వాట్సాప్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్, ఇన్‌స్ట్రాగామ్, బ్రోడ్‌కాస్ట్, ట్విట్టర్ తదితర వేదికల ద్వారా విషెస్ తెలుపుతున్నారు. తమకు ఇష్టమైన ఇమేజ్, మెసేజ్‌లను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని షేర్ చేస్తున్నారు. ఒక షేర్‌తో ఎంతో మందికి శుభాకాంక్షలు తెలిపే సౌకర్యం



రుస్తుం చిత్రం


రుస్తుం ఆవిష్కరించిన చిత్రం

సిద్దిపేటజోన్: 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో ప్రముఖ చిత్రకారుడు రుస్తుం సిద్దిపేట క్లాక్ టవర్ కాన్వాస్ చిత్రాన్ని ఆవిష్కరించారు. సిద్దిపేటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్న సృజన శిల్పి మంత్రి హరీశ్‌రావు చిత్రాన్ని, క్లాక్ టవర్‌ను ఒకే చిత్రంలో పొందుపరిచారు. ఆయన నూతన సంవత్సరంలో మరిన్ని విజయాలను సాధించాలని విక్టరీ సంకేతం చూపుతున్నట్లుగా చిత్రాన్ని గీశారు.


ప్రశాంత్‌నగర్: సిద్దిపేటలో కేకులు కొంటున్న మహిళలు


ప్రశాంత్‌నగర్: సిద్దిపేటలో కేక్ కట్ చేసి సెల్ఫీ దిగుతున్న మహిళలు

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



రామాయంపేటలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామాయంపేట(మెదక్): రామాయంపేట, నిజాంపేట మండలాల పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి, ఎంఈఓ నర్సింలు ఆదివారం నాడిక్కడ ప్రారంభించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రమోద్, సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆశయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వెంకట నర్సింహారెడ్డి, సురేశ్, శ్రీనివాస్, రామాయంపేట, నిజాంపేట మండలాల అధ్యక్షుడు నర్సాగౌడ్, గోపాల్‌రెడ్డి, రెండు మండలాల ప్రధాన కార్యదర్శులు యాదవ రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మండలశాఖ ఉపాధ్యక్షుడు శంకర్‌నాయక్, కార్యదర్శి స్వామిగౌడ్, మహిళా కార్యదర్శులు రేఖ, కవిత పాల్గొన్నారు.

పెళ్లి రోజే కల్యాణలక్ష్మి చెక్కులు అందేలా చూస్తా..

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం అందిస్తున్న కానుక కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలని, పెళ్లి రోజే ఆడపిల్ల తల్లిదండ్రులకు వాటి చెక్కులు అందేలా చూస్తామని స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కౌడిపల్లిలో 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. ఇందులో 10 మందికి రూ. 51వేలు, 16మందికి రూ. 75,116 చొప్పున అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటోందన్నారు. ఆడపిల్ల పెళ్లి కుటుంబ సభ్యులకు భారం కావద్దని సీఎం కేసీఆర్ భావించారని తెలిపారు. అందు కోసమే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయంతో కుటుంబానికి ఎంతో ఆసరా అవుతుందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ కోసం ఆడపిల్ల పెళ్లి కుదిరిన వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీంతో పెళ్లి రోజే ప్రభుత్వ చెక్కు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీశైలం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నర్సింగరావ్, మహ్మద్‌పాషా, నాయకులు మక్బుల్, రహీం, అంజయ్య, మోషయ్య, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులు సంఘటిత శక్తిగా ఎదగాలి

బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు మధుశ్రీ శర్మ



మాట్లాడుతున్న మధుశ్రీ శర్మ

రామాయంపేట(మెదక్): బ్రాహ్మణులు సమస్యల పరిష్కారానికి సంఘటిత శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శాస్త్రుల మధుశ్రీశర్మ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కిరాణా వర్తక సంఘం భవనంలో జరిగిన జిల్లా సంఘం సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. బ్రాహ్మణుల పరిస్థితి ఘోరంగా ఉండేదన్నారు. గత ప్రభుత్వాలు బ్రాహ్మణుల సంక్షేమం విషయమై ఎంతమాత్రం పట్టించుకోలేదని, ఫలితంగా ఎన్నో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులతో గడిపాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పాటుతోనే చాలావరకు మన సమస్యలు పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రావు, జిల్లా కోశాధికారి శ్రీనివాసశర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్య ప్రభాకరశర్మ, స్థానిక ప్రతినిధులు రమేశ్‌బాబు, ప్రవీణ్‌కుమార్, దిగంబరశర్మ, శ్రీకాంత్, వెంకటేశం, రాష్ట్ర నాయకులు రఘురామశర్మ, శ్రీనివాస్, పుల్యాకుల రవీందర్‌శర్మ, ఎస్. కృష్ణమూర్తి పాల్గొన్నారు.

తీరిన ఆకలిబాధ

- పీహెచ్‌సీల్లో వైద్య పరీక్షలకొచ్చే గర్భిణులకు భోజనాలు
- ఆరోగ్యలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టిన వైనం
- భోజన ఏర్పాట్లు చేసిన ఐసీడీఎస్‌శాఖ
- కలెక్టర్ చొరవ ఫలితం



ఆస్పత్రిలో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న కలెక్టర్

మెదక్‌జోన్: గర్భిణులు వైద్య పరీక్షల కోసం ఆస్పత్రులకు వచ్చి ఉపవాసంతో గంటల తరబడి ఉంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని భావించిన కలెక్టర్ భారతీ హోళికేరి వారికి ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే అన్నం పెట్టించి ఆకలి బాధలను తీర్చేలా చూస్తున్నారు. దీంతో జిల్లాలోని గర్భిణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ భోజన కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య(పీహెచ్‌సీ) కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. దీంతో ఆకలి బాధ నుంచి గర్భిణులకు విముక్తి లభించింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతీ శుక్ర, సోమవారాల్లో గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తారు. మారుమూల గ్రామాల్లో నుంచి ఆయా మండల కేంద్రాల్లోని వైద్యారోగ్య శాఖకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. వీరు భోజనం లేకుండా పరీక్షల కోసం గంటల తరబడి వేచి ఉండడంతో ఆరోగ్యం దెబ్బతింటుందని కలెక్టర్ భారతీ హోళికేరి భావించారు. దీంతో పరీక్షల కోసం ఆస్పత్రులకు వచ్చే గర్భిణులకు ఐసీడీఎస్‌శాఖ నుండి వారానికి రెండు రోజులపాటు శుక్రవారం, సోమవారం మధ్యాహ్న భోజనం వండి పెట్టాలనే ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో గత ఏడాది అక్టోబర్ 9న జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు భోజనం పెడుతున్నారు. పరీక్షల కోసం ఆస్పత్రులకు వచ్చే గర్భిణులకు మాత్ర, రక్త పరీక్షలతోపాటు పలు పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా భోజనం అందిస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా 2వేల మందికి ప్రయోజనం

జిల్లాలో 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల పరిధిలో 2వేల మంది గర్భిణులు ఉన్నారు. ఒక్కో ఆస్పత్రికి 50 నుండి 100 మంది వైద్య పరీక్షల కోసం వస్తుంటారు. వీరు శుక్ర, సోమవారాల్లో మండల కేంద్రాల్లోని ఆరోగ్యకేంద్రాలకు వచ్చి పరీక్షలు చేయించుకుంటూ మధ్యాహ్న భోజనాన్ని అక్కడే తింటున్నారు.

ఇబ్బందులు తీరాయి



కలెక్టర్ సూచన మేరకు ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పరీక్షల కోసం వచ్చే గర్భిణులకు భోజనాలను ఏర్పాటు చేశారు. దీంతో వివిధ గ్రామాల నుండి ఉదయమే ఆస్పత్రులకు వచ్చే గర్భిణులకు ఆకలి తీరింది. వారు ఆకలితో ఇబ్బందులు పడే రోజులు పోయాయి. – డీఎంహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, మెదక్

యువత సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం

- హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం
- యువజన సంఘాల రాష్ట్ర కన్వీనర్ మిద్దెల గాల్‌రెడ్డి



మాట్లాడుతున్న మిద్దెల గాల్‌రెడ్డి

రేగోడ్(మెదక్): ప్రభుత్వం యువత సంక్షేమాన్ని మరచిపోయిందని యువజన సంఘాల రాష్ట్ర కన్వీనర్ మిద్దెల గాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రేగోడ్‌లో ఆదివారం యువజన సంఘాల మండల కమిటీని ఎన్నుకున్న సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ పాలకులకంటే ఆంధ్రోళ్ల పాలనే నయమన్నారు. యువకుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో యువకులకు, యువజన సంఘాల సభ్యులకు ఎంతో గౌరవం ఉండేదని, ప్రస్తుతం పాలకులు, అధికారులు వారిని పట్టించుకోవడం లేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. యువకుల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సంగారెడ్డిలో ఈ నెల 12న స్వామివివేకానంద జయంతిని నిర్వహిస్తామని, గ్రామాల్లో ఇదివరకు సేవా కార్యక్రమాలను చేపట్టిన యువజన సంఘాలను గుర్తించి ప్రశంసాపత్రాలను ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు డాకూర్ వెంకటేశం, ఉపాధ్యక్షుడు సాయిలు, నియోజకవర్గ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేగుంట మున్నూరుకాపు సంఘానికి సేవ అవార్డు



ఉత్తమ సేవ అవార్డు అందుకుంటున్న చేగుంట మున్నూరుకాపు సంఘం సభ్యులు

చేగుంట(తూప్రాన్): సంఘం ఏర్పాటు చేసిన మూడు నెలల్లో ఆరు సేవా కార్యక్రమాలను నిర్వహించిన చేగుంట మున్నూరుకాపు సంఘానికి ఉత్తమ సేవ అవార్డు వచ్చినట్లు సంఘం ప్రధాన కార్యదర్శి లింగమూర్తి తెలిపారు. ఆదివారం రవీంద్రభారతిలో మున్నూరుకాపు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన సంఘాలకు ప్రశంస, బహుమతులను అందించారు. చేగుంట మున్నూరుకాపు సంఘానికి ఉత్తమ సేవ అవార్డు లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సీ నేతి విద్యాసాగర్‌రావు, సామాజిక బీసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సంతోష్ చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు సుకేందర్, నర్సింలు, మహిపాల్, మంద్రు సుధాకర్, చల్లా లక్ష్మణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లోకి మార్చాలి

వెల్దుర్తి(తూప్రాన్): అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైన ముదిరాజ్‌లను ప్రభుత్వం బీసీ–ఏలోకి మార్చి అభివృద్ధి చేయాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పుట్టి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రామంతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ రంగాలలో ముదిరాజ్‌లు వెనుకబాటుకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముదిరాజ్‌లను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభాలో 40 శాతం ఉన్న ముదిరాజ్‌లను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా సిద్ధిరాములుతోపాటు మరో 10 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కరణం వెంకటేశం, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు భిక్షపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాలతో మోసం చేస్తున్న ప్రభుత్వం

టీడీపీ జిల్లా అధ్యక్షుడు గంగాధర్‌రావు విమర్శ

చిన్నశంకరంపేట(మెదక్): రోజుకో కొత్త వాగ్దానంతో ప్రజలను టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఏకే గంగాధర్ రావు అన్నారు. ఆదివారం ఆయన గవ్వలపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన టీఆర్ఎస్ ప్రభుత్వం నేడు రోజుకో కొత్త పథకం పేరుతో ముందుకుసాగుతోందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం అంటూ ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. కానీ ఎక్కడ కూడా ప్రభుత్వం హామీలను అమలు చేసేందుకు ప్రయత్నించడం లేదన్నారు. టీఆర్ఎస్‌కు సరైన సమయంలో తగినబుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ నాయకులు ఉన్నారు.

స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు



సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు

సంగారెడ్డి జోన్: వివిధ పథకాల్లోని అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశా, ఎన్‌హెచ్‌ఎం, వీఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్ వంటి పోస్టుల్లో పని చేస్తున్న వారందరినీ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని వివిధ రంగాల్లో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లతో కేవల్ కిషన్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.18 వేలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంతో పాటు 45వ ఇండియన్ లేబర్ సిఫారసున్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈనెల 5న కేవల్‌కిషన్ భవన్‌లో జరిగే జిల్లా సదస్సులో ఎక్కువ సంఖ్యలో స్కీమ్ వర్కర్లు పాల్గొనాలని కోరారు. వివిధ పథకాల్లో పని చేస్తున్న వారు అత్యధికంగా అట్టడుగు వర్గాలకు చెందిన వారేనన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల దగ్గరకు పట్టుబడలతో తీసుకెళ్లడంలో వీరి కృషి ఎంతో ఉంటుందన్నారు. శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్మిక చట్టాలను అమలుతో పాటు చట్టపరమైన చర్యలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్కీమ్ వర్కర్లు దినకర్, సాగర్, లక్ష్మమ్మ, విజయ, మమత, సంగయ్య, రవి, యాదయ్య, ప్రభాకర్, గోపాల్, నరేందర్, బాలమణి ,ప్రకాశ్ పాల్గొన్నారు.

17న స్కీమ్ వర్కర్ల సమ్మె

స్కీమ్ వర్కర్ల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న దేశ వ్యాప్త సమ్మె చేపడుతున్నట్లు జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య సూచించారు. ఆదివారం సుందరయ్య భవనలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కీమ్ వర్కర్ల పట్ల కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు మొండివైఖరిని అవలంభిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతుందన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులుగా గుర్తించడంతో పాటు రెగ్యూలరైజ్ చేయాలని, సీఎస్ఐ, పీఎఫ్‌తో పాటు 45వ ఇండియన్ లేబర్ యాక్టును అమలు చేయాలని, పథకాలకు సరిపడా బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న జిల్లా సదస్సును నిర్వహిస్తున్న నేపథ్యంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు యాదవరెడ్డి, వివిధ కార్మిక సంఘాల నాయకులు మంగ, కవిత, స్వాతి తదితరులు ఉన్నారు.

వైభవంగా అయ్యప్ప పడి పూజ



అయ్యప్ప మహాపడిపూజలో కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్: హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి మహాపడిపూజ మహోత్సవం ఆదివారం సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దంపతుల స్వగృహంలో ఉదయం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం పదునెట్టంబడి అయ్యప్పస్వామికి వివిధ పూలు, ద్రవ్యాలు, ఫలాలతో అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని శరణుఘోషల మధ్య పూజ స్థలానికి జగ్గారెడ్డి తీసుకువచ్చారు. గురుస్వాములు శ్రీశైలం గౌడ్, శ్రీశైలం, జయప్రకాశ్, కమలాకర్ స్వాముల పర్యవేక్షణలో మహాపడి పూజ కార్యక్రమం కొనసాగింది. ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా బృందం ఆలపించిన భక్తిగీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామి వారికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. రాత్రి 12 గంటల ప్రాంతంలో పడి వెలిగించడంతో పాటు భారీగా బాణాసంచా కాల్చి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలికేలా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి, కొండాపూర్, ఫసల్‌వాడి, సదాశివపేట, పటాన్‌చెరు తదితర అయ్యప్ప మాలధారణ స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతే విద్యుత్ సిబ్బందిగా విధులు



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కాపలా ఉన్న వ్యక్తి



స్తంభంపై వైరును సరి చేస్తున్న రాములు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని గాగిళ్లాపూర్ గ్రామానికి చెందిన రైతు స్తంభంపై ఎక్కి విద్యుత్ మరమ్మతులు చేసుకుంటూ ప్రమాదకరంగా దర్శనమిచ్చారు. ఆదివారం మండలంలోని గాగిళ్లాపూర్ గ్రామంలోని నారాదాసు రాములు తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ వైర్లు తెగిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి బంద్ చేశాడు. ఓ వ్యక్తిని కాపాల ఉంచి స్తంభంపైకి ఎక్కి ప్రమాదకరంగా వైర్లకు మరమ్మతులు చేశారు. రాములును వివరణ కోరగా కరెంటు అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రమాదమని తెలిసి నా... తామే స్తంభంపై ఎక్కి వైర్లను చుట్టుకుంటున్నామని తెలిపారు.

అనాథ వృద్ధులకు చేయూత

- కిరాణ సరుకులు, బియ్యం, రగ్గుల పంపిణీ
- సంస్థ డైరెక్టర్ క్యాథలిన్‌సిస్టర్



కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపిస్తున్న సిస్టర్

జగదేవ్‌పూర్(గజ్వేల్): 'అనాథ వృద్ధులకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుంది. వృద్ధులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి' అని ఎస్‌సీవీ(రోస్) సంస్థ డైరెక్టర్ క్యాథలిన్‌సిస్టర్ అన్నారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో 25 మంది అనాథ వృద్ధులకు కిరాణ సరుకులు, బియ్యం, కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా దుస్తులు అందజేశారు. సాయిమానన నిర్వాహకులు, దాత రవి వృద్ధులకు సొంతంగా రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్యాథలిన్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో పదిహేడు ఏళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. వితంతువులకు చేయూతనందించడం, అనాథ బాలలకు విద్యను అందించడం, వృద్ధులకు అన్నదానం నిలవడం తదితర సేవలు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి ఏటా వృద్ధులకు సరిపడా నిత్యావసర సరుకులు అందిస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

బర్త్ డే సంబరాలు..

సంస్థ డైరెక్టర్ క్యాథలిన్‌సిస్టర్ జన్మదిన వేడుకలను అనాథ వృద్ధుల మధ్య ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు సరుకులు అందించిన తర్వాత కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు చేసుకున్నారు. సిస్టర్‌కు జన్మది న శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు అనూష్, పె ద్దమ్మ, కోఆర్డినేటర్లు శ్వేత, దీప, దాతలు శ్రీను, అంథోన్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

సంగారెడ్డి జోన్: భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. ఆదివారం 48వ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మోహన్, సంతోష్, వసతిగృహ కమిటీ సభ్యులు శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ సున్నితమైన అంశం

మాజీ డిప్యూటీ సీఎం దామోదర్



దామోదర్‌ను సన్మానించిన గ్రామస్తులు

తొగుట(దుబ్బాక): భూ సేకరణ రైతుల జీవితాలతో ముడిపడిన సున్నితమైన అంశమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మండలంలోని వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన దీక్షలకు ఆదివారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్దిపాటి సాగు భూమిని ప్రాజెక్టుల పేరుతో తీసుకుని పరిహారం చెల్లింపులో అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 1894 నుంచి 2013 వరకు ప్రభుత్వాలు భూసేకరణ చేస్తూ రైతులకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సంపూర్ణ న్యాయం చేయాలనే సదుద్దేశంతో 2013 చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ పోరాటాల వారసత్వ చరిత్ర తెలంగాణ ప్రజలదన్నారు. 1946లో రావి నారాయణరెడ్డి, చాకలి ఐలమ్మ, బద్దం ఎల్లారెడ్డి వారసత్వం వేములఘాట్ రైతులదని అన్నారు. భూ సేకరణకు గ్రామసభలు నిర్వహించకుండా బలవంతంగా లాక్కోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చట్టం ప్రకారంగా ఊరుకు ఊరు, బడికి బడి, గుడికి గుడి నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్బంధం కొనసాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా న్యాయానిదే అంతిమ విజయమన్నారు. వేములఘాట్ పోరాటంపై డాక్యుమెంటరీ నిర్మించనున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం దామోదర్ రాజనర్సింహను రైతులు సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి బెల్లయ్య నాయక్, నాయకులు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, రైతులు హయాతుద్దీన్, రంగారెడ్డి, కనకయ్య, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాచిన్‌పల్లిలో మద్య నిషేధం



మద్య నిషేధంపై తీర్మానం చేస్తున్న మహిళలు

రాయపోలు(దుబ్బాక): దౌల్తాబాద్ మండలం మాచిన్‌పల్లిలో సంపూర్ణ మద్య నిషేధం పాటించాలని మహిళలు నిర్ణయించి ఆదివారం గ్రామపంచాయతీ పాలకవర్గంతో తీర్మానం చేయించారు. మద్యం సేవించి పలు కుటుంబాలు వీధిన పడ్డాయని శనివారం రాత్రి మహిళలంతా సమావేశం ఏర్పాటు చేశారు. విషయాన్ని సర్పంచ్ యాదమ్మకు వివరించారు. ఆదివారం ఉదయం మరోసారి సమావేశం ఏర్పాటు చేసి సంపూర్ణ మద్య నిషేధం పాటించాలని తీర్మానించారు. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే వారికి రూ.20 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. తాగినా జరిమానా తప్పదని గ్రామ చావిడీ వద్ద తీర్మానం చేసి గ్రామంలో ప్రచారం చేశారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఘనంగా వీడ్కోలు

పాల్గొన్న జేసీ, ఎమ్మెల్యే

సంగారెడ్డి టౌన్: పట్టణ అభివృద్ధికి మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి ఎంతో కృషి చేశారని జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు అన్నారు. మంత్రి కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు నిధుల మంజూరులో మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి పాత్ర ఎంతో ఉందన్నారు. ఆదివారం పట్టణ పురపాలక సంఘం సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలో సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి చేసిన కుమారస్వామిని అభినందిస్తున్నానన్నారు. ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీకి, ప్రజలకు మున్సిపల్ కమిషనర్ వారధిగా ఉండి అభివృద్ధి చేశారన్నారు. అధికారులు ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు. జనవరి 1న కుమారస్వామి పుట్టిన రోజు కావడంతో ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు సంగారెడ్డి పట్టణ పురపాలన సంఘం సభ్యులు, సిబ్బంది, భువనగిరి పురపాలక సంఘం సభ్యులు, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, అధికారులు కుమారస్వామి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సాబేర్‌అలీ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గోవర్ధన్ నాయక్, మున్సిపల్ డీఈ హనుమంతరావు నాయక్, టీపీఓ లక్ష్మి నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రావు, జనార్దన్‌రెడ్డి, విఠల్, సిబ్బంది , మున్సిపల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మన సంగారెడ్డి
సాక్షి సంగారెడ్డి
సోమవారం । జనవరి । 1 । 2018

కేక్‌లకు భలే డిమాండ్



హత్నూర (సంగారెడ్డి):నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం దౌల్తాబాద్‌లో బేకరీల వద్ద సందడి నెలకొంది. ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. దీంతో కేక్‌లకు డిమాండ్ ఏర్పడింది.

రూ.1152 కోట్లతో అభివృద్ధి పనులు

సదాశివపేట(సంగారెడ్డి): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్, తోగర్‌పల్లి గ్రామాలకు చెందిన 200 మంది కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నేటి వరకు రూ.1152 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇందులో చాలా వరకు పూర్తికాగ మరికొన్ని ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. బంగారు తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. అనంతసాగర్ మత్స్యకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు మన్నే సుబుద్ధి, అడివయ్య, దామోదర్,, మునిరోద్దిన్‌ల అధ్వర్యంలో 150 మంది, తొగర్‌పల్లి గ్రామం నుంచి దావిద్, యాకుబ్, బాలనందం, అధ్వర్యంలో 50 మంది యువకులు టీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయన్నారు. జెడ్పీ కోఆప్షన్‌మెంబర్ అమినోద్దిన్, కొండాపూర్ ఎంపీపీ విఠల్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడుసత్తాగౌడ్, మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌రావు దేశ్‌పాండె, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రాజు, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతకుంట మల్లాగౌడ్, నాయకులు రఘునాధ్‌రెడ్డి, మల్లేశం, చంద్రమౌళి, మానిక్ రెడ్డి, జలెందర్, రాములు, వెంకట్‌రెడ్డి, అనందం, రత్నయ్య, అంజిరెడ్డి, జలీల్, భూపాల్‌రెడ్డి, రాములునాయక్, ప్రేమానందం తదితరులున్నారు.



టీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే తదితరులు

'వసతులు కల్పించడంలో సర్కార్ విఫలం'

టీమాస్ పట్టణ చైర్మన్ మల్లయ్య

సంగారెడ్డి జోన్:పట్టణంలో మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని టీమాస్ పట్టణ చైర్మన్ మల్లయ్య డిమాండ్ చేశారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివారం టీమాస్ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నిధులు ఉన్నా గుత్తేదారులు పని చేయడం లేదని ఆరోపించారు . సొంత ఇళ్లు లేక ఎందరో నిరుపేదలు అద్దెలు చెల్లించలేని పరిస్థితిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో పట్టాలు ఇచ్చిన పొజిషన్‌లు చూపలేదన్నారు. రాజీవ్ గృహ కల్ప పేరుతో డబ్బులు వసూలు చేసి ఎనిమిదేళ్లు గడుస్తున్నా నేటికి పొజిషన్ చూపకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పట్టణంలో పారిశుధ్యం పడేకేసిందని, మురుగు వాడల్లోని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీలోని డంపింగ్ యార్డును తరలించాలని, శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల రెండో తేదీ నుంచి నుంచి టీమాస్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు మల్లేశ్వరీ, పట్టణ కన్వీనర్ ఎండీ మహబూబ్‌ఖాన్, సీహెచ్. హన్మంత్‌లున్నారు.

డంపింగ్ సమస్య పరిష్కరించాలి

సంగారెడ్డి జోన్:మున్సిపల్ పరిధిలోని రామచంద్రారెడ్డి కాలనీలో రెండు మాసాలుగా ఇళ్ల మధ్య చెత్త వేయడమే కాకుండా కాల్చి ప్రజల ఆరోగ్యాలను దెబ్బతిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి యాదవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం చెత్తను పారబోసేందుకు వచ్చిన మున్సిపల్ ఆటోలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి చెత్తను సేకరించి ఇళ్ల మధ్య వేయకూడదని నిబంధనలు ఉన్నా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల డంపింగ్ యార్డు సమస్య పరిష్కరించ లేకపోతున్నారు. చెర్యాలలో డంపింగ్‌యార్డు నిర్మాణానికి మున్సిపల్ కార్యాలయం రూ.25 లక్షలు చెల్లిం చిన రైతులకు చెల్లించకుండా ఆర్డీఓ కార్యాలయ పరిధిలోనే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చెత్తను కాల్చడం వల్ల ప్రజలుఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

సదాశివపేట(సంగారెడ్డి): ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి స్వీపర్ మరియమ్మ ఉద్యోగ విరమణ వీడ్కోలు కార్యక్రమం అదివారం ఘనంగా నిర్వహించారు. వైద్యులు ప్రసన్నలక్ష్మి, రఘు, చంద్రశేఖర్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపకార్యదర్శి భీంరావుపాటిల్‌లతో పాటు సిబ్బంది ఆమెను సన్మానించి విడ్కోలు పలికారు, కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మెరి ఉమా, మణికుమారి, విరోనిక, ప్రభారాణి, మల్లేశం, విదేశ్వర్, ప్రసాద్, సారయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, కిరణ్, మొహిన్, ప్రభారాణి, ప్రతాఫ్, రవిందర్, ఆజీమ్, లక్ష్మి, సుగుణ, యశోద తదితరులు పాల్గొన్నారు.




మరియమ్మతో వైద్యులు, సిబ్బంది

More transpiration leads more rainfall



Sura Satyanarayana



TRANSPORTATION
THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions would you suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1 2) 4 3) 3 4) 3 5) 2 6) 4
7) 2 8) 2 9) 2 10) 1 11) 3 12) 2
13) 1 14) 2 15) 3 16) 1 17) 1 18) 1
19) 2 20) 3 21) 1

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
    సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసమ్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
    సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
    సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005 బి) 2006
    సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్ బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100 బి) 1000
    సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా బి) టిప్
    సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం బి) సునామీ
    సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన బి) 200 పైన
    సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ బి) భూపాతం
    సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
    సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010 బి) 1990-2000
    సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
    సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా బి) కొలంబో
    సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్
ప్రత్యేకం

గతంలో వచ్చిన ప్రశ్నలు


1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ



అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?


గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ‘‘వాటర్ మిల్’’ (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి ‘వాటర్‌మిల్’ ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.




సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి




లెక్కించండి జవాబు: 28

సంగారెడ్డి | సోమవారం | జనవరి | 1 | 2018 సాక్షి

మినీ మేడారం ఉప్పర్‌పల్లి తండా


మోతీమాత ఆలయం


గర్భగుడిలో వెలసిన మోతీమాత


అప్పట్లో మోతీమాత విగ్రహం ఉన్నది ఈ చెట్టుకిందే..

పూజారిగా సేవలు..



మోతీమాతకు రోజూ పూజలు చేస్తున్నా. రెండున్నర సంవత్సరాల వయసున్నప్పుడే మోతీమాత మరణించింది. ఆమె భవానీమాత భక్తురాలు. ఆలయానికి సేవలందించడం నా అదృష్టం.

– కిషన్ జాదవ్, పూజారి

ఆలయాభివృద్ధికి కృషి

మోతీమాత ఆలయం దినదినాభివృద్ధి చెందుతోంది. కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు కల్పించారు. కమ్యూనిటీ భవనం, ప్రహరీ నిర్మించాం.

– కిషన్‌రావు పవార్, ఆలయ కమిటీ చైర్మన్(జెడ్పీటీసీ)

- నేటినుంచి మోతీమాత జాతర
- తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లను సమీక్షించిన జేసీ వాసం వెంకటేశ్వర్లు

జహీరాబాద్: మినీ మేడారంగా ఉప్పరిపల్లి తండా ప్రసిద్ధి చెందింది. ఉప్పర్‌పల్లిలో వెలసిన మోతీమాత జాతరకు మేడారాన్ని తలపించేలా భక్తులు తరలివచ్చి దర్శించుకుంటారు. మొగుడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి తండా శివారులో వెలసిన మోతీమాత జాతరను ఈ నెల 1, 2వ తేదీల్లో వైభవంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. జాతరకు లక్ష మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి గిరిజన భక్తులు వేలాదిగా రానున్నారు. 2వ తేదీన జరిగే జాతరలో భక్తులు మేకలు, కోళ్లను నైవేద్యంగా సమర్పిస్తారు. ఆలయం పరిసర ప్రాంతాల్లోని పొలాలన్నీ భక్తులతో నిండిపోతాయి. అక్కడే వంటలు చేసుకుంటారు. భోజనాలు చేసి ఇంటికి తిరిగి వెళ్తారు.

ఆలయ చరిత్ర

ఉప్పర్‌పల్లి తండాకు చెందిన మోతీమాత యుక్త వయసులో మరణించింది. ఆమె బతికున్నప్పుడు భవానీ మాత భక్తురాలి. బతికున్నప్పుడే ఉప్పర్‌పల్లి తండా క్రాస్ రోడ్డు వద్ద గల చెట్టుకింద చిన్న రాతి విగ్రహాన్ని భవానీమాతగా పూజించాలని సోమ్లానాయక్‌కు చెబుతుండేదని తండావాసులు పేర్కొంటున్నారు. ఆమె యుక్త వయసులో అనారోగ్యంతో మరణించింది. సోమ్లానాయక్‌కు మోతీమాత కలలో వచ్చి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చెప్పింది. వెంటనే సోమ్లానాయక్ మోతీమాత చెప్పిన చెట్టు కిందనే రాతి విగ్రహం ఏర్పాటు చేశాడు. అప్పటి నుంచి ఉప్పర్‌పల్లి, విఠునాయక్, మిర్జంపల్లి, హరిచంద్ నాయక్ తండాతో పాటు కర్ణాటకలోని సంగాపూర్ తండాకు చెందిన గిరిజనులు దారిన వెళ్తూ దర్శించుకుంటున్నారు. క్రమంగా 18 సంవత్సరాల నుంచి జాతర నిర్వహిస్తున్నారు. భక్తుల రాక అధికం కావడంతో మోతీమాత ఆలయాన్ని నిర్మించారు. మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఉత్సవాలను భారీగా నిర్వహిస్తున్నారు.

ఆలయం వద్ద ఏర్పాట్లు

మోతీమాత జాతరను పురస్కరించుకుని అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మూడు రోజులుగా ఎమ్మెల్సీ ఎం.డి.ఫరీదుద్దీన్, జేసీ వాసం వెంకటేశ్వర్లు, ఆర్డీఓ అబ్దుల్ హమీద్, తహసీల్దార్ రాధాబాయిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. తాగునీరు, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆలయం నుంచి రహదారిని మూసివేశారు. వెనుక వైపు నుంచి వాహనాలు రాకపోకలు సాగించేందుకు వీలుగా తాత్కాలికంగా బైపాస్ రహదారి ఏర్పాటు చేశారు. 2వ తేదీన భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాట్లు చేసింది.

అవసరం మేరకు ఏర్పాట్లు

జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు


అధికారులతో మాట్లాడుతున్న జేసీ వాసం వెంకటేశ్వర్లు

జహీరాబాద్: మొగుడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి తండాలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మోతీమాత జాతరకు అన్ని ఏర్పాట్లు చేశామని జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఉప్పర్‌పల్లి తండాలోని మోతీమాత ఆలయాన్ని జేసీ సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. అధికారులు రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సమావేశంలో ఆర్డీఓ అబ్దుల్ హమీద్, జెడ్పీటీసీ కిషన్‌రావు పవార్, మొగుడంపల్లి తహసీల్దార్ రాధాబాయి, ఆలయ కమిటీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం

రామచంద్రపురం(పటాన్‌చెరువు): క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామచంద్రాపురం పట్టణంలో కుంగ్‌ఫూ, కరాటే పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో విజయం సాధించిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కరాటే, కుంగ్‌ఫూ క్రీడలు ఆత్మస్థైర్యం పెంచుతాయన్నారు. సీఎం కేసీఆర్ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్, ఎంపీపీ యాదగిరియాదవ్, శ్రీశైలంయాదవ్, టీఆర్‌ఎస్ నాయకులు నగేష్‌యాదవ్, పరమేశ యాదవ్, నవీన్‌పృద్వి, నీరజ్‌కాన్, నిర్వాహకులు రాజు తదితరులు పాల్గొన్నారు.


విజయం సాధించిన విద్యార్థులతో ఎమ్మెల్యే తదితరులు

8నుంచి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ

వట్‌పల్లి(అందోల్): వట్‌పల్లి మండలం దుద్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని కర్కార్‌కంచ తండాలో ఈ నెల 8 నుంచి సేవలాల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.5,011, ద్వితీయ బహుమతి రూ.2,011 అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనేవారు రూ.500 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థుల ప్రతిభ


పతకాన్ని అందుకుంటున్న నందిని

వట్‌పల్లి(అందోల్) : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం బీరంగూడలో జరిగిన రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. పి.నందిని, మానిష్ కటాప్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు. కిషోర్, ప్రశాంత్ స్పారింగ్‌లో వెండి పతకాలు సాధించారని మాస్టర్ అశోక్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ సంస్థ ఆద్వర్యంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులను పలువురు అభినందించారు.

బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడుచుకోవాలి


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గంగామాతాజీ

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రతి ఒక్కరూ మహాత్మా బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడుచుకోవాలని కూడల సంఘం బసవధర్మ పీఠాధిపతి గంగామాతాజీ సూచించారు. ఆదివారం మండల పరిధిలోని తాట్‌పల్లి గ్రామంలో బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహానీయుడు బసవేశ్వరుడన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శారదభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు శంకర్‌పాటిల్, నాయకులు భాస్కర్‌రెడ్డి, రవీందర్, లక్ష్మారెడ్డి, సంతోష్‌పాటిల్, వైజ్యనాథ్, శివకుమార్, మల్లికార్జున్ పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన భక్తులు

సాక్షి
సంగారెడ్డి
మన జహీరాబాద్
సోమవారం | జనవరి | 1 | 2018

హలో సాక్షి..
జహీరాబాద్: 9948499244,
జహీరాబాద్ టౌన్: 9440068278,
కోహీర్: 9705347296,
న్యాల్‌కల్: 9705347298,
ఝరాసంగం: 9505872923,
ఝరాసంగం రూరల్: 9491900444,



కోహీర్(జహీరాబాద్): మండలంలోని సజ్జాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత బోరు పాలిట శాపంగా మారింది. ఇంకుడుగుంత నిండి బయటకు వెళ్లడానికి సరైన మార్గం లేక మురికినీరు తిరిగి బోరు వద్దకు చేరుకొని మురికికూపంగా మారింది. తద్వారా పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

అంతటా నయా జోష్





జహీరాబాద్‌లో కేక్‌లను కొనుగోలు చేస్తున్న ప్రజలు

జహీరాబాద్‌టౌన్: పట్టణంలో ఆదివారం నూతన సంవత్సరం సందడి నెలకొంది. నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు నచ్చిన రీతిలో కేక్‌లకు ఆర్డర్ ఇచ్చి కొనుగోలు చేశారు. బేకరీ నిర్వాహకులు ప్రత్యేక ఆఫర్లు ఇచ్చారు. కేక్‌తో పాటు కూల్‌డ్రిక్స్ ఉచితంగా అందజేయడంతో వ్యాపారం జోరుగా సాగింది. బేకరీల ముందు టెంట్ వేసి సౌండ్ సిస్టంలు కూడా ఏర్పాటు చేసి వినియోగదారులను ఆకట్టుకున్నారు. ప్రజలు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు సోషల్‌మీడియాను విపరీతంగా వాడుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

న్యూస్ బాక్స్

కొత్త సంవత్సరం జీవితాల్లో వెలుగులు నింపాలి

– ఎమ్మెల్యే గీతారెడ్డి



జహీరాబాద్: కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని జహీరాబాద్ ఎమ్మెల్యే జె.గీతారెడ్డి ఆకాంక్షించారు. నియోజకవర్గం ప్రజలకు ఆమె 2018 సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొంగొత్త ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున ప్రతీ ఒక్కరి ఆకాంక్షలు నెరవేరాలన్నారు. అంతే కాకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం సైతం అన్ని రంగాల్లో ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు.

ఆలయాల్లో భక్తుల సందడి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రేజింతల్, ముంగి, రాఘవాపూర్–హుమ్నాపూర్ గ్రామ శివారులో గల శ్రీసిద్ధివినాయక ఆలయం, ఆదిలక్ష్మి ఆశ్రమం, పంచవటి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయాలకు వచ్చి దైవదర్శనం చేసుకున్నారు. ఆలయాల పరిసర ప్రాంతాల నుంచే కాకుండా సమీపాన గల కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భక్తులు ఆలయాలకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి దైదర్శనం చేసుకున్నారు. ఆదిలక్ష్మి ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ ప్రవచనాలను భక్తులు శ్రద్ధతో ఆలకించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

చదువుతో పాటు ఆట పాటలు అవసరం

- డీఎస్పీ నల్లమల రవి



సుప్రదీపకు బహుమతి అందచేస్తున్న డీఎస్పీ

జహీరాబాద్ టౌన్: చదువుతో పాటు ఆటపాటలు అవసరమని, ప్రతిభ కనబర్చి చక్కగా రాణించాలని డీఎస్పీ నల్లమల రవి అన్నారు. పట్టణంలోని శ్రీవాసవి కల్యాణ మండపంలో నిర్వహించిన ఎన్ఎస్ స్టూడియోస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. విజేతలకు ఆదివారం బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన డీఎస్పీ రవి మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో జిల్లా స్థాయి నృత్యపోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పట్టణంలో చాలా మంది డ్యాన్స్‌మాస్టర్లు ఉన్నారని, వారంత ఒక్కచోట చేరి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు నామ రవికిరణ్ గుప్తా, నిర్వాహకులు డ్యాన్స్ మాస్టర్లు రాజశేఖర్,రాము, పురుషోత్తం, రమ్య, జగదీష్, తుల్జారాం, మోతిరాం తదితరులు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా హైదరాబాద్‌కు చెందిన చలన చిత్ర డైరెక్టర్ కృష్ణ చంద్ర బిహారీ తదితరులు పాల్గొన్నారు. డ్యాన్స్‌పోటీల్లో మొదటి బహుమతి పట్టణానికి చెందిన గంజి సుప్రదీప, రెండో బహుమతి దశరథ్ డ్యాన్స్ గ్రూపుకు లభించింది. ఈ మేరకు డీఎస్పీ రవి విజేతలకు బహుమతులతో పాటు నగదు అందచేశారు.

లోకల్ వాయిస్

కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయాలి



కోహీర్(జహీరాబాద్): కోహీర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. పండించిన పంటలను ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తోంది. శనగలు, కందుల పంటలు కోతకు వచ్చిన ఈ తరుణంలో కొనుగోలు కేంద్రం యొక్క అవసరం ఎంతైన ఉంది. వెంటనే కోహీర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి శనగలు, కందులను కొనుగోలు చేయాలి.

– లింగాల సంగమేశ్వర్, రైతు కోహీర్



వెండితెర



హలో: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ: మహేశ్వరీ
(11.30, 2.30, 6.30; 9.30)
టైగర్ జిందాబాద్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
ఇది నీ నా మన ప్రేమకథ:
అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

రాహుల్ కిరణ్‌కు ఘనస్వాగతం



పూలమాలతో సన్మానిస్తున్న స్వేరోస్ కమిటీ నాయకులు

కోహీర్(జహీరాబాద్): డీఐసీసీ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు రాహుల్ కిరణ్‌కు స్వేరోస్ కమిటీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని యుద్ధవీరుల చారిత్రక ప్రదేశమైన మహారాష్ట్రలోని భీమ్‌కోరెగావ్‌ను దర్శించడానికి వెళ్తున్న ఆయనకు ఆదివారం మండలంలోని కవేలి క్రాస్‌రోడ్డు వద్ద స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ సైతం ఏటా జనవరి 1 తేదిన భీమ్‌కోరెగావ్‌ను సందర్శించే వారని వారు తెలిపారు. రాహుల్ కిరణ్‌ను సన్మానించిన వారిలో స్వేరోస్ కమిటీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆల్ ఇండి యా సమత సైనిక్‌దళ్ దీపక్ ఆకాష్, జహీరా బాద్ మండల అధ్యక్షుడు విష్ణు పాల్గొన్నారు.

దావిద్ జీవితచరిత్ర నాటక ప్రదర్శన

కోహీర్(జహీరాబాద్): మండలంలోని మనియార్‌పల్లి గ్రామంలో మంగళవారం నుంచి దావిద్ జీవితచరిత్ర నాటకం ప్రదర్శిస్తున్నామని నిర్వాహకులు సంఘకాపరి సీమోన్ తెలిపారు. 2 తేదీ మంగళవారం రాత్రి 9 గంటలకు నాటక ప్రదర్శన ప్రారంభిస్తామన్నారు. ఈ నెల 4 నుంచి గురువారం రాత్రి రెండో భాగం, 6 తేదీన మూడో భాగం నాటకం ప్రదర్శించనున్నట్టు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని నాటకాన్ని విజయవంతం చేసి దేవుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు సీమోన్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తీపి గడలకు భలే గిరాకీ..



జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ ప్రాంతంలో చెరకు ప్రధాన పంట. సుమారు 25 వేల ఎకరాల్లో పంట సాగవుతుంది. ఎక్కడ చూసిన పొలాల్లో చెరకు పంట అగుపిస్తుంది. చెరకు తినాలపిస్తే రుపాయి ఖర్చులేకుండా తినవచ్చు. కానీ పట్టణంలో ఓ వ్యక్తి చెరకు గడలు అమ్ముతుంటే ప్రజలు ఎగబడి కొంటున్నారు. ఎందుకంటే పట్టణంలో విక్రయిస్తున్నది 6200 రకం చెరుకు. ఈ రకం చెరకు తినడానికి భలే బాగుంటుంది. రికవరీ రాదని షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఈ రకం చెరకును తీసుకోవడంలేదు. అ రకం స్థానంలో ఎర్ర, బుర్దిపాడ్ తదితర కొత్త రకాల చెరుకును పండిస్తున్నారు. రసానికి పనికి వచ్చే 6200 రకం చెరకు దొరకడం కష్టంగా మారింది. అందుకని రూ. 20 కి ఒక గడ చొప్పున కొంటున్నారు.

భక్తి మార్గంలో ముక్తిని చూపించిన బసవేశ్వరుడు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గంగమాతాజీ, డీఎస్పీ రవి తదితరులు

జహీరాబాద్ టౌన్: మహాత్మా బసవేశ్వరుడు భక్తి మార్గంలో ముక్తిని చూపించారని కర్ణాటకలోని కూడల సంగం బసవ ధర్మ పీఠాధిపతి గంగమాతాజీ పేర్కొన్నారు, పట్టణంలోని దత్తగిరి కాలనీ బసవ మంటపంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రీయ బసవదళ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లమల రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 800 సంవత్సరాల క్రితం బసవేశ్వరుడు అనేక సాంఘిక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలకు హక్కులు కల్పించారని చెప్పారు. బసవేశ్వరుడు ఏర్పాటు చేసిన అనుభవ మంటపం ఆధారంగా పార్లమెంట్‌ను ఏర్పాటు చేశారన్నారు. స్త్రీలకు 37 శాతం సీట్లను కల్పించారని గుర్తు చేశారు. అంటరానితనం వ్యతిరేకించారని, అణగారిన జాతులకు గొప్పస్థానం కల్పించారని కొనియాడారు. ఆయన చూపిన మార్గం నడుచుకొవాలన్నారు. డీఎస్పీ నల్లమల రవి మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమాజానికి దూరంగా ఉన్న వారికి సముచిత స్థానం కల్పించిన సంఘకర్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బాల్కి హిరేమఠ్ పీఠాధిపతి బసవలింగ పట్టదేవరు, రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షుడు శంకర్‌పాటిల్, గౌరవ అధ్యక్షుడు శరణప్ప, జంగమ సమాజం నాయకులు బసయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ సమాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పట్టణంలోని అనుభవ మండపంలో ఆదివారం డీఎస్పీ నల్లమల రవి వీరశైవలింగాయత్ సమాజ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా లింగాయత్ సమాజ్ మాజీ అధ్యక్షుడు నాగేందప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్. సుభాష్, అక్కన బళగ అధ్యక్షకార్యదర్శులు మంగళ కౌళాస్, ఆరుణా చించోళీ, నాయకులు బస్వరాజ్ మఠాధిపతి తదితరులు పాల్గొన్నారు.

చీకూర్తి పాఠశాలకు బెంచీల వితరణ



పాఠశాలకు బహూకరించిన బెంచీలపై కూర్చున్న విద్యార్థులు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని చీకూర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సీఏ టెక్నాలజీ కంపెనీ వారు బెంచీలను బహూకరించారు. గ్రామ సర్పంచ్ స్వరూప శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక కృషితో టెక్నాలజీ కంపెనీ వారు 32 బెంచీలను బహూకరించారు. వీటి విలువ సుమారు 1.30లక్షలు ఉంటుందని సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటారని గుర్తించి మిత్రుల సహాయంతో బెంచీలను అందజేయాలని నిర్ణయించామని సర్పంచ్ తెలిపారు. త్వరలో సీఏ టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్టు ఆమె వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా తరగతిలో ఫర్నిచర్ లేక కింద కూర్చుంటూ ఇబ్బందులు పడ్డామని బెంచీలు అందజేసినందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

Zone Guide

నేడు 104 వైద్య సేవలు

జహీరాబాద్: జనవరి 1వ తేదీన ఝరాసంగం మండలంలోని కృష్ణాపూర్, మాచ్‌నూరు గ్రామంలో 104 వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. ఆయా గ్రామాల్లోని నిర్ణీత ప్రాంతాలకు వాహనం చేరుకుని వైద్యం అందిస్తుంది. అంతే కాకుండా అవసరమైన రోగులకు ఉచితంగా మందులను అందజేస్తారు.

2న భవానీ మాత యజ్ఞం

జహీరాబాద్ టౌన్: పట్టణ సమీపంలో హోతి (కె) గ్రామ పరిధిలో సత్వార్ గుండెరావు తోటల గల ఆలయం వద్ద శ్రీభవాని మాత యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీమంత్ పూజారి తెలిపారు. లోక కల్యాణర్థం ప్రతీ సంవత్సరం శుద్ధ పౌర్ణమి యజ్ఞం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. బ్రహ్మశ్రీ గణేష్ దీక్షిత్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించే యజ్ఞానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావాలని కోరారు. యజ్ఞం అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ కూడా ఉంటుందన్నారు.

ఇంటర్వ్యూ

డాక్టర్ జీనత్‌భాను
అంశం: గాలికుంటు టీకామందు
పశుసంవర్ధక అధికారి



కోహీర్(జహీరాబాద్):

సాక్షి: గాలికుంటువ్యాధి ఏ వైరస్ వల్ల సోకుతుంది?

అధికారి: ఈ వ్యాధి 65 రకాల వైరస్ వల్ల సోకుతుంది.కోహీర్ ప్రాంతంలో ప్రధానంగా ఆరు రకాల వైరస్‌లవల్ల వ్యాధి ప్రబలుతోంది.

సాక్షి: ఈ ప్రాంతంలో వ్యాపించే వైరస్ రకాలు ఏవి?

అధికారి: ఈ ప్రాంతంలో ప్రధానంగా ఏ, బీ, సీ, ఓ, ఏషియా1, ఏషియా2 రకాల వైరస్‌లు ప్రధాన కారణం.

సాక్షి: గాలికుంటువ్యాధి ఏయే పశువుల్లో వ్యాపిస్తుంది?

అధికారి: గాలికుంటువ్యాధి ప్రధానంగా ఎడ్లు, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలకు సైతం ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది.

సాక్షి: గాలికుంటు వ్యాధి లక్షణాలు ఏమిటి?

అధికారి: వ్యాధి సోకే ముందు పశువులు తీవ్ర జ్వరానికి గురవుతాయి. కాళ్లలోని గిట్టల మధ్య, నోట్లో పుండ్లు పడతాయి.

సాక్షి: వ్యాధివల్ల పశువులకు ప్రాణహాని ఏమైనా ఉందా?

అధికారి: గాలికుంటువ్యాధి వల్ల పశువులకు ప్రాణహాని లేకపోయినప్పటికీ రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. గిట్టల్లో పుండ్లు ఏర్పడడంతో నడవడం ఇబ్బందికరంగా ఉంటుంది. నోట్లో పుండ్లు పడడంతో పశువులు మేత మానివేస్తాయి. సకాలంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వ్యాధి సోకిన పశువు బలహీనమై చనిపోయే అవకాశం కూడా ఉంది.

సాక్షి: వ్యాధి నివారణకు మందులున్నాయా?

అధికారి: గాలికుంటువ్యాధి నివారణకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో లేవు. వ్యాధి తీవ్రతను, సైడ్ ఎఫెక్ట్‌లను కొంతమేర తగ్గించడానికి యాంటీబయోటిక్స్ మందులను వాడుతున్నాము.

సాక్షి: వ్యాధిసోకిన పశువుల పట్ల జాగ్రత్తలు ఏమిటి?

అధికారి: వ్యాధి సోకిన పశువులను ఇతర పశువులకు దూరంగా పొడి ప్రదేశంలో ఉంచాలి. పుండ్లను ఎప్పటికప్పుడు శుభ్రంచేసి మందులు వాడాలి. మేత మేయని పశువులకు గంజిని తాగించాలి. అవసరమైతే గ్లూకోజ్ ఎక్కించాలి.

సాక్షి: మండలంలో గాలికుంటువ్యాధి నివారణ టీకామందు ఎప్పటి నుంచి ఎప్పటివరకు వేస్తున్నారు.

అధికారి: గాలికుంటువ్యాధి నివారణ టీకామందు పంపిణీ కార్యక్రమాన్ని డిసెంబర్ 29న మండలంలో ప్రారంభించాము. జనవరి 15 తేదీ వరకు టీకామందును పంపిణీ చేస్తాం.

సాక్షి: గాలికుంటువ్యాధి నివారణ టీకామందు ఎప్పుడు ఎక్కడ పంపిణీ చేస్తున్నారు?

అధికారి: టీకామందు పంపిణీ కోసం ప్రత్యేకంగా నాలుగు బృందాలను ఏర్పాటు చేశాము. ముందస్తుగా దండోరా వేయించి ఆయా గ్రామాల్లో పశువులకు గాలికుంటువ్యాధి టీకామందును పంపిణీ చేస్తున్నాము.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..





ఓ కాలనీలో సీసీ రోడ్డు



పుల్‌కల్‌లోని మోడల్ స్కూల్

నాటి పల్లె.. నేడు మండలకేంద్రం



- అభివృద్ధి బాటలో పుల్‌కల్
- అంతటా సీసీ రోడ్లు
- విద్యాలయాలకు నిలయం
- ఈ గ్రామం నుంచే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రులు
- పట్టణాలకు దీటుగా బహుళ అంతస్తుల భవనాలు

ఒకప్పుడు అది ఓ మారుమూల పల్లె.. అక్కడికి వచ్చేందుకు కనీస రవాణా, రోడ్డు సౌకర్యం లేని పరిస్థితి.. కాని 1984లో మండల వ్యవస్థ ఏర్పడటంతో పుల్‌కల్ దశ తిరిగింది. ఇందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాటి పాలకులు చేసిన కృషి ఫలితమే అని చెప్పకతప్పదు. ఒకప్పుడు చదువుకునేందుకు కనీసం ఉన్నత పాఠశాల లేని గ్రామంలో నేడు ప్రభుత్వ జూనియర్, మోడల్, గురుకుల, కేజీబీవీలను ఏర్పాటు చేశారు. ప్రతినిత్యం వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. క్రమంగా పుల్‌కల్ అభివృద్ధి వైపు పరుగులు తీస్తోంది. గతంలో పులకంటిగా వ్యవహరించే గ్రామం నేడు పుల్‌కల్‌గా పేరు మారింది.

పుల్‌కల్(అందోల్): మండల కేంద్రమైన పుల్‌కల్‌లో 3,269 జనాభా, అక్షరాస్యత 43 శాతం, గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు 25 మంది, 61 మంది ప్రైవేట్ ఉద్యోగులు ఉన్నారు. గ్రామ విస్తీరణం రెండు కిలోమీటర్లు, పుల్‌కల్ గ్రామాన్ని 1984లో నాటి ముఖ్యమంత్రి రామారావు మండల వ్యవస్థను ఏర్పాటు చేయడంతో సమితి అధ్యక్షుడిగా ఉన్న డాకూర్ మాణిక్‌రెడ్డి పుల్‌కల్ మండలాన్ని మండల కేంద్రంగా చేయడం కోసం ప్రతిపాదించారు. అందుకు అనుగుణంగానే నాటి సర్పంచ్ మల్లారెడ్డి ప్రభుత్వ కార్యాలయ భవన నిర్మాణాలకు స్థలాన్ని సైతం విరాళంగా ఇవ్వడంతో ప్రభుత్వం పుల్‌కల్‌ను మండల కేంద్రంగా చేయడం కోసం నిర్ణయించింది. అందుకు అనుగుణంగానే ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయంతో పాటు పోలీసుస్టేషన్‌ను ఏర్పాటు చేశారు. కార్యాలయాల నిర్వహణకు భవనాలు లేని సమయంలో మాణిక్‌రెడ్డి ప్రైవేట్ ఇళ్లను అద్దెకు ఇప్పించారు. ఫలితంగా నేడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించి కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

గ్రామంలో ఎక్కడ చూసినా సీసీ రోడ్లు..

ఒకనాడు పుల్‌కల్ అంటే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే గ్రామం. ఇక్కడ కనీసం కంకర రోడ్డు సైతం కనిపించేది కాదు. కాని క్రమంగా గ్రామం అభివృద్ధి చెందడంతో పాటు రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలు పూర్తి అయి పట్టణాలను తలపించేలా పుల్‌కల్ రూపు దిద్దుకొంది. కాగా పుల్‌కల్ అంటే మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర తండ్రి రాజనర్సింహా గ్రామంగా ప్రజల్లో ముద్ర పడింది. అందుకు తగినట్టుగానే ఆయన కుటుంబ సభ్యులు ఇక్కడ ఓటర్లుగా ఉన్నారు. ఫలితంగా ఏ ప్రభుత్వాలు వచ్చినా గ్రామ అభివృద్ధికి తప్పనిసరిగా నిధులు కేటాయించేది. ఫలితంగానే గ్రామం పట్టణాన్ని తలపించేలా అభివృద్ధి చెందింది.

నా స్వగ్రామం పుల్‌కల్..

నేను ఎక్కడ ఉన్నా నా స్వగ్రామం పుల్‌కల్ అని గర్వంగా చెబుతాను. నా ఓటు హక్కు సైతం ఇక్కడే ఉంది. అందుకే నేను గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను అధికంగా కేటాయిస్తాను. మండలానికి మంచి పేరు రావాలని జేఎన్‌టీయూ, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, గురుకుల పాఠశాల, కాలేజీ, మోడల్‌స్కూల్, కేజీబీవీలు ఏర్పాటు చేయించాను.

– మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర

చదువుకునేందుకు మంచి అవకాశం



గతంలో పుల్‌కల్‌లో కనీసం ప్రాథమికోన్నత పాఠశాల మాత్రమే ఉండేంది. దీంతో గ్రామానికి చెందిన వారు చదు కోసం జోగిపేట, సంగారెడ్డి పట్టణాలకు వెళ్లాల్సివచ్చేది. గత 10 సంవత్సరాలుగా పుల్‌కల్ అన్ని రకాలుగా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం పుల్‌కల్‌లో జూనియర్ కళాశాల, గురుకుల స్కూల్, కాలేజీతో పాటు మోడల్ స్కూల్, విద్యార్థినుల కోసం కేజీబీవీలు ఏర్పాటు చేారు.

– సాగర్, పుల్‌కల్

అందరి సహకారంతో అభివృద్ధి



మండల కేంద్రమైనందున పుల్‌కల్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తాం. మాజీ మంత్రి, రాజనర్సింహాతో పాటు అయన కుమారుడు దామోదర మంత్రులుగా ఉన్నందున గ్రామానికి నిధులు అధికంగా వచ్చాయి. ఫలితంగానే అన్ని కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేశాం. ఇక మీదట అదే విధంగా అభివృద్ధిని కొనసాగిస్తాం.

– శివరాణి, సర్పంచ్

లోకల్ వాయిస్

బస్టాండ్ ఏర్పాటు చేయరూ..



మునిపల్లి(అందోల్): 65వ నంబర్ జాతీయ రహదారి కంకోల్, బుదేరా చౌరస్తాలలో ఆయా గ్రామాల ప్రయాణికుల సౌకర్యం కోసం బస్టాండ్‌లను ఏర్పాటు చేయాలి. చౌరస్తాలలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. బస్టాండ్ సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి చౌరస్తాలలో బస్టాండ్‌లను ఏర్పాటు చేయాలి.

– శేఖర్, బుదేరా

వృథాగా ట్యాంకు..



వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని కేరూర్ గ్రామంలో 7 వ వార్డులో తాగునీటి ఇబ్బందులను తీర్చడం కోసం నిర్మించిన మినీ వాటర్‌ట్యాంకు నిరుపయోగంగా ఉంటోంది. కరెంట్ ఉన్న సమయంలో బోరు నీరు అందుతోంది. కరెంట్ లేని సమయంలో కాలనీలో నీరు తెచ్చుకోవడంలో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

న్యూస్ బాక్స్

జోగిపేటలో జోరుగా కేక్‌ల విక్రయాలు




జోగిపేటలో కేక్‌లను విక్రయిస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): కొత్త సంవత్సర వేడుకల కోసం జోగిపేట పట్టణంలో కేక్‌ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఆంగ్ల సంవత్సరం కాబట్టి ఎలాంటి వేడుకలు చేసుకోవద్దంటూ పండితులు ప్రకటనలు చేసినా వేడుకలపై ప్రభావం అంతంతమాత్రమేనని చెప్పవచ్చు. స్థానికంగా న్యూఈయర్ కేక్‌ల విక్రయాలు జోరుగా సాగాయి. అవన్నీ మధ్యాహ్నం వరకే హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. పట్టణంలోని హనుమాన్ మందిరం నుంచి బస్టాండ్ వరకే 7 కేక్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కిలో కేక్ రూ.150 నుంచి రూ.200 వరకు విక్రయించారు. ఎక్కువగా యువకులు కొనుగోలు చేశారు. నిరుద్యోగ యువకులు, బేకరీల వద్ద విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

సంక్షేమ పథకాలు మంజూరు చేయాలి

వైఎస్సార్ సీపీ మండల ప్రధానకార్యదర్శి వీరన్న



మునిపల్లి(అందోల్): రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి మగ్ధుంపల్లి వీరన్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలంలోని కంకోల్‌లో ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని లబ్ధిదారులందరికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయాలన్నారు. వివిధ రకాల పింఛన్లు, రేషన్ కార్డులు లేని వారికి మంజూరు చేయాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు మండలంలోని ఏ గ్రామంలో కూడా లబ్ధిదారులకు ప్రభుత్వం ఇళ్లను నిర్మించి ఇవ్వలేదని అరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మాయ మాటలతో మభ్య పెడుతోందని అవేదన వ్యక్తం చేశారు. అర్హులకు ఇప్పటికైనా సంక్షేమ పథకాలు మంజూరు చేయాలన్నారు.

రైతులకు మేలు చేకూర్చాలి

వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు తమ్మలిమల్లన్న



రాయికోడ్(అందోల్): నూతన సంవత్సరంలో ప్రభుత్వం రైతులకు ప్రయోజనాలు చేకూర్చాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు తమ్మలి మల్లన్న అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా భూ విస్తీర్ణానికి సంబంధం లేకుండా రూ. 2లక్షల పంట రుణాలు అందించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. గత కొన్నేళ్లుగా రైతులు సాగులో నష్టాలు ఎదురుచూస్తున్నారని ఎరువులు, విత్తనాలు పూర్తిగా ఉచితంగా అందించి రైతుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైతులు, కార్మికులు, కులవృత్తుల వారు, యువకులు, కూలీలు తదితర అన్ని వర్గాల ప్రయోజనాల కోసం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతాయన్నారు. మండల ప్రజలకు వైఎస్సార్‌సీపీ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

మన అందోల్
సాక్షి సంగారెడ్డి
సోమవారం | జనవరి | 1 | 2018



వెండితెర



ఎంసీఏ
వెంకటేశ్వర 70 ఎంఎం
11.15, 2.15, 6.15, 9.15

ఈ చెత్త తొలగించేదెవరు?



వట్‌పల్లి(అందోల్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు పరిశుభ్రంగా క్షేత్రస్థాయి అధికార సిబ్బందికి ఆదేశాలు ఇస్తున్నప్పటికీ వారి నిర్లక్ష్యం కారణంగా ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతోంది. ఇందుకు ఉదాహరణగా వట్‌పల్లి మార్కెట్‌యార్డు చెప్పుకోవచ్చు. దీంతో మార్కెట్ ఆవరణలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఈ మార్కెట్ యార్డు ఆవరణలోనే తహసీల్, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ కార్యాలయాలు కొనసాగుతున్నా అధికారులు అటువైపుగా కన్నెత్తి చూడడం లేదు. గ్రామాల్లోని ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచనలు చేయడం బాగానే ఉన్నా అమలు చేయడంలో విఫలమవుతున్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కిష్టయ్య



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పుల్‌కల్(అందోల్): జనవరి 6 నుంచి రెండు రోజుల పాటు నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పల్లె కిష్టయ్య కోరారు. ఆదివారం పుల్‌కల్‌లో శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రెండు రాష్ట్రాలకు చెందిన కార్యకర్తలకు, నాయకులకు రెండు రోజుల పాటు రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు అదిక సంఖ్యలో పాల్గొనాలని అయన కోరారు.

అగ్నిప్రమాద బాధితులకు దుస్తుల పంపిణీ



గిరిజనులకు దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

పుల్‌కల్(అందోల్): అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారికి గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, సీడీసీ డైరెక్టర్ జయపాల్‌నాయక్ అధివారం దుస్తులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని చంక్రియాల్ శివారులో చెరుకు నరికేందుకు వచ్చిన గిరిజనుల గుడిసెలు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో నిత్యావసర సరుకులు, దుస్తులను కోల్పోయారు. దీంతో వారికి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బాధిత ఐదు కుటుంబాల సభ్యులకు రెండు జతల దుస్తులు, 25 కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయపాల్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడమే గాకుండా వారికి అర్థిక సహాయం చేసి ఆపదలో ఉన్న వారిని అదుకునేందు కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, నాయకులు పూల్‌సింగ్, రవీందర్‌నాయక్, ప్రకాశ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్

జోగిపేట(అందోల్): ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సి.శ్రీధర్ అన్నారు. జోగిపేట షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో కామాటిగా విధులు నిర్వహిస్తున్న నీరడి లక్ష్మీపతి ఆదివారం పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారిని సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీపతి 34 సంవత్సరాల పాటు చేసిన సేవలను మరువలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సహాయ సంక్షేమ అధికారి మల్లేశం, వసతి గృహ సంక్షేమ అధికారి మల్లికార్జున్,వసతిగృహ సిబ్బంది పాల్గొన్నారు.

కోతదశలో కంది



రాయికోడ్‌లో కోత దశకు చేరిన కందిపంట

రాయికోడ్(అందోల్): ఖరీఫ్‌లో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో సాగు చేసిన కంది పంట కోతదశలో ఉంది. మండల కేంద్రం రాయికోడ్‌తో పాటు సిరూర్, సింగితం, పీపడ్‌పల్లి, నాగ్వార్, ఇటికేపల్లి గ్రామాల్లో ఈ ఏడాది 1800 ఎకరాల్లో రైతులు కంది పంటను సాగు చేశారు. పలువురు రైతులు పత్తి పంటలో మిశ్రమంగా కంది పంటను సాగు చేశారు. పలు గ్రామాల్లో ఇప్పటికే కందుల రాశులు ప్రారంభించిన రైతులు దిగుబడిపై ఆశలు పెట్టుకున్నారు. మార్కెట్‌లో కందుల మద్ధతు ధర ఆశించిన స్థాయిలో లేదని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. క్వింటాలు కందుల ధర రూ.5000ల వరకే పలుకుతుండటంతో దిగుబడి పెరిగితేనే తమ కష్టానికి ఫలితం ఉంటుందని రైతులు చెబుతున్నారు.

అన్ని కుల సంఘాలకు భవనాలు నిర్మించాలి

సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సింలు

జోగిపేట(అందోల్): రాష్ట్రంలోని అన్ని కులాలకు భవనాలను నిర్మించి ఇవ్వాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సింలు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రెడ్డి, బ్రాహ్మణ, గొల్ల, కురుమల భవనాలకు కోట్ల రూపాయలను మంజూరు చేయడం సంతోషకరమే అయినా అన్ని కులాలకు కూడా సముచిత స్థానం ఇచ్చి అభివృద్ధికి సహకరించాలన్నారు. కేవలం భవన నిర్మాణాలతోనే సరిపెట్టకుండా వారి స్థితిగతులను తెలుసుకొని అన్ని విధాలా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కుల సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

Zone Guide

రేపటి నుంచి గ్రామసభలు

మునిపల్లి(అందోల్): జనవరి 2వ తేదీ నుంచి మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ నాగలక్ష్మి శనివారం తెలిపారు. 2వ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

అనుబంధ గ్రామాలపై ప్రత్యేక దృష్టి

రాయికోడ్(అందోల్): స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లను నిర్మిస్తున్న క్రమంలో గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని ఈజీఎస్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ విష్ణువర్ధన్ అన్నారు. ఆదివారం మండలంలోని మహబత్‌పూర్ గ్రామాన్ని సందర్శించారు. ఇప్పటివరకు పూర్తయిన మరుగుదొడ్లు, నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల వివరాలను స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ విఠల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుబంధ గ్రామాలైన మండలంలోని అల్లాపూర్, మహబత్‌పూర్, దౌల్తాబాద్, ఎన్కెపల్లి తదితర గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన మరుగుదొడ్లను విధిగా నిర్మించుకునేలా లబ్ధిదారుల కుటుంబాలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఇంటర్వ్యూ

శంకర్
అంశం: వ్యవసాయశాఖ సేవలు
ఏఈఓ, రాయికోడ్ క్లస్టర్



రాయికోడ్(అందోల్): ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, వ్యవసాయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వ్యవసాయ విస్తీర్ణ అధికారి శంకర్ అన్నారు. ఆదివారం సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యవసాయశాఖ సేవలకు సంబంధించి వివరించారు.

సాక్షి: మీరు ఏ క్లస్టర్‌కు బాధ్యులు? ఎన్ని గ్రామాలున్నాయి?

ఏఈఓ: రాయికోడ్ క్లస్టర్‌కు బాధ్యత వహిస్తున్నాను. ఈ క్లస్టర్ పరిధిలో రాయికోడ్, ధర్మాపూర్, అల్లాపూర్, నల్లంపల్లి, యూసుఫ్‌పూర్ గ్రామాలున్నాయి.

సాక్షి: మీ క్లస్టర్‌లో ఎంత మంది రైతులున్నారు? ఎలాంటి రకాలైన పంటలు సాగవుతున్నాయి?

ఏఈఓ: క్లస్టర్ పరిధిలోని 5 గ్రామాల్లో 2,719 మంది రైతులుండగా 6,540 ఎకరాల సాగుభూమి ఉంది. రబీలో భాగంగా శనగ, తెల్లకుసుమ పంటలు సాగవుతున్నాయి.

సాక్షి: శనగ సాగులో రైతులు ప్రధానంగా ఎలాంటి అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది?

ఏఈఓ: శనగ సాగులో పచ్చపురుగు వ్యాప్తిని నిరోధించాలి. పురుగు ఉధృతిని అడ్డుకోకపోతే పంట ఏ మాత్రం చేతికందే అవకాశం ఉండదు. ఈ క్రమంలో వినియోగించే రసాయనాల మోతాదుపై రైతులు మా సూచనలు పొందాలి.

సాక్షి: రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా?

ఏఈఓ: వివిధ కార్యక్రమాలు, పంటల పరిశీలన తదితర సందర్భాల్లో గ్రామాలకు వెళ్లినపుడు రైతులు ప్రభుత్వ వ్యవసాయ సబ్సిడీ పథకాలు, ఆధునిక సాగు పద్ధతులు, బిందుసేద్యం, మట్టి పరీక్షల ప్రయోజనాలు, పంటల బీమా తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం.

సాక్షి: మీ క్లస్టర్ పరిధిలో కూరగాయల సాగు చేస్తున్నారా?

ఏఈఓ: మండల కేంద్రం రాయికోడ్, ధర్మాపూర్ అల్లాపూర్ గ్రామాల్లో రైతులు కూరగాయలు సాగు చేస్తున్నారు. రైతులకు పెద్దగా సాగునీటి సౌకర్యాలు లేవు. వ్యవసాయ బావులు, బోర్లు ఉన్న రైతులు మాత్రమే కూరగాయలను సాగు చేస్తున్నారు.

లీకు ఆగేదెప్పుడు..?



కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని బోర్గి సర్దార్ తండాకు నీరందించే కౌలాస్‌నాలా తాగునీటి పైప్‌లైన్ లీకవుతోంది. సరిపడా తాగునీరు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి లీకేజీ అరికట్టాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

హ్యాపీ న్యూ ఇయర్



పట్టణంలో వెలసిన రంగుల దుఖాణాలు



న్యూ ఇయర్ స్పెషల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు

నారాయణఖేడ్: డివిజన్ ప్రజలు కొత్త సంవత్సరానికి కోటి ఆశలతో, ఆనందోత్సహాల నడుమ స్వాగతం పలికారు. డిసెంబర్ 31 ఆదివారం రావడంతో ప్రతీ ఏడు కంటే ఈ సారి న్యూ ఇయర్ వేడుకల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి అర్ధ రాత్రి వరకు మద్యం, మాంసం దుఖాణాలు కిటకిటలాడాయి. పట్టణంలో న్యూఇర్ సందర్భంగా ప్రత్యేక దాబాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏర్పాట్లు చేశారు. రహదార్లవెంట ఉన్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల ఎదుట టెంట్‌లు వేసి, కొత్త సంవత్సరం వంటకాలు అంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. విందులు వినోదాలు, యువత, చిన్నారుల కేరింతలతో అర్ధరాత్రి దాటే వరకు ఖేడ్ కళకళలాడింది. మండలంలోని పల్లెల్లో సైతం కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. పట్టణంలో ముగ్గల కోసం రంగుల దుకాణాలు వెలిశాయి. బెకరీల్లో ప్రత్యేకంగా న్యూ ఇయర్ కేక్‌లు తయారు చేసి విక్రయాలు చేపట్టారు. స్వీట్ దుకాణాల్లో సైతం వ్యాపారం జోరుగా సాగింది.

మనూరు(నారాయణఖేడ్): మనూరు, నాగల్‌గిద్ద మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం నూతన సంవత్సర ప్రారంభ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు ఆలయాల వద్ద ప్రత్యేక భజనలు, కీర్తనలు ఏర్పాటు చేశారు. యువత, చిన్నారులు కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

న్యూస్ బాక్స్

షాదీ ముబారక్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని జమ్గి(బీ)కి చెందిన నూర్జాబేగం కుతురుకు మంజూరైన షాదీ ముబారక్ చెక్కును ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదివారం అందించారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ దిలీప్‌కుమార్, అహ్మద్‌సాబ్, అబ్రహం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు..

నారాయణఖేడ్: నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. విద్య, వ్యవసాయం, సాగునీరు, తాగునీటి రంగాల అభివృద్ధికి రానున్న కాలంలో మరింత దృష్టి సారించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

పశువైద్య శిబిరానికి స్పందన

మనూరు(నారాయణఖేడ్): నాగల్‌గిద్ద మండలంలోని వల్లూర్‌లో ఆదివారం నిర్వహించిన పశువైశ్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. పశువులకు పత్తి ఆకును మేతగా ఇవ్వొద్దని పశువైద్యాధికారి వీరేశం సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పండరి, ఎంపీపీ లక్ష్మీగణపతి, పీఏసీఎస్ చైర్మెన్ మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న దత్తాత్రేయ కాలనీ

బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సాయిరాం



కాలనీని పరిశీలిస్తున్న సాయిరాం , బీజేపీ నాయకులు

నారాయణఖేడ్: పట్టణంలో దత్తాత్రేయ కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపట్టకపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సాయిరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కాలనీలో ఆయన పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఇళ్లలో నుంచి వచ్చిన మురికి నీరు రోడ్లపైనే నిలుస్తుండడంతో వచ్చే దుర్గంధంతో కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారన్నారు. దోమలు అధికంగా ఉండడంతో కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారన్నారు. నిత్యం దుర్వాసనల నడుమ కాలనీవాసులు జీవనం వెల్లదీస్తున్నారన్నారు. బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో గౌలి కిషన్‌రావు, రమేశ్, బాలకృష్ణ, యాదుల్, పుండ్లిక్‌రావు, ఈశ్వర్‌గౌడ్, సంజీవ్‌రెడ్డి, పూజల మమేష్, రామకృష్ణ, రాజేందర్ గుప్త, సాకేత్‌రెడ్డి, తిరుపతి, ముకుంద్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

తైబంది చేసి పంటలకు సాగు నీరందించాలి



కంగ్టి(నారాయయణఖేడ్): చెరువుల్లో పుష్కలంగా నీరున్నా తైబంది చేయకపోవడంతో పంటలు వేసుకొనేందుకు ఆలస్యం అవుతోంది. మండలంలోని కాకివాగు ప్రాజెక్టులోని నీరు జోనల్ ప్రకారం బాన్సువాడ, జమ్గి(బీ) గ్రామాల రైతులకు రావల్సి ఉంది. సంబంధిత రెవెన్యూ అధికారులు, వ్యవసాయాధికారి, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా గ్రామాలకు సాగునీరు అందించాలి. కాలవ్వలకు కావల్సిన మరమ్మత్తులు నిర్వహించి ఆయకట్టుకు నీరందించి రైతులకు సహకరించాలి.

–జార అంజిరెడ్డి, బాన్సువాడ, కంగ్టి మండలం

ఉచిత షుగర్ పరీక్షలు



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని బాచేపల్లిలో ఆదివారం షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గుండు మోహన్, కాల్వ అంజిరెడ్డి, గంజాయి సంగయ్య, గ్రామస్తులు భాస్కర్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

12

మన నారాయణఖేడ్
సాక్షి సంగారెడ్డి
సోమవారం | జనవరి | 1 | 2018

వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఖాకీ
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : కేరాఫ్ సూర్య
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
ఖాకీ
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

డంప్‌యార్డు నిర్మాణానికి స్థలం చదును



స్థలాన్ని చదును చేయిస్తున్న పంచాయతీ అధికారులు

నారాయణఖేడ్: మండలంలోని జూకల్ శివారులో డంప్ యార్డు నిర్మించనున్న స్థలాన్ని పంచాయతీ సిబ్బంది ఆదివారం చదును చేశారు. నారాయణఖేడ్ గ్రామ పంచాయతీకి 2 ఎకరాల స్థలాన్ని డంప్ యార్డు కోసం రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఈ స్థలంలోని చెట్లు, ముళ్ల పొదలు, బండరాళ్లను ఆదివారం సిబ్బంది తొలగించారు. పనులను సర్పంచ్ నజీబ్, ఈఓ వాసంతి పర్యవేక్షించారు. ఇన్ని రోజులు చెత్త వేయడానికి స్థలం లేక పట్టణ శివారులో వేసేవారు. దీంతో వచ్చే దుర్గంధంతో ప్రజలు అవస్థలు పడేవారు. డంపింగ్ యార్డు ఏర్పాటుతో ప్రజలకు ఇక ఆ అవస్థలు తీరనున్నాయి.

ప్రత్యేక ప్రార్థనలకు తరలిరండి

నారాయణఖేడ్: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 5న క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక ప్రార్థన దినోత్సవానికి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని క్రైస్తవులు అధిక సంఖ్యలో తరలి రావాలని క్రిస్టియన్ కౌన్సిల్ నారాయణఖేడ్ శాఖ ప్రతినిధి ఎం.నథన్ డ్యానీ, మెథడిస్ట్ డీఎస్ రెవ.సీ.సాలోమెన్ రాజు కోరారు. కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అంతర్జాతీయ సేవకుడు డా.రెవ.బెల్లి గ్రహం కూతురు రెవ అన్నీ గ్రహం హాజరు కానున్నట్లు తెలిపారు.

ఎమ్మార్సీ భవనానికి శంకుస్థాపన

మనూరు(నారాయణఖేడ్): నాగల్‌గిద్ద మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపీపీ లక్ష్మీగణపతి ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ నిరంజన్, ఎంఈఓ నాగారం శ్రీనివాస్ హాజరవుతారన్నారు.





స్వచ్ఛ ఖేడ్ కోసం.. స్పెషల్ డ్రైవ్..

నారాయణఖేడ్: పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సర్పంచ్ నజీబ్, ఈఓ వాసంతి ఆదివారం ప్రారంభించారు. నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేట్ నుంచి మురికి కాల్వల్లోని మురికి తీత పనులను ప్రారంభించారు. నిత్యం ఒక్కో వార్డులో ప్రత్యేక సిబ్బంది ద్వారా మురికి కాల్వలను శుభ్రం చేయిస్తామని ఈఓ తెలిపారు.

జోరుగా 'కాకతీయ' పనులు



నిర్మాణంలో ఉన్న కాల్వ



నూతనంగా నిర్మిస్తున్న ఫీడర్ ఛానెల్

నారాయణఖేడ్: మండలంలోని ర్యాలమడుగు పరిధిలోని తెట్టెకుంట తండాలో చెరువు మరమ్మతు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మిషన్ కాకతీయ మూడో విడత క్రింద రూ.26.65లక్షల వ్యయంతో చెరువు మరమ్మతు పనులు చేపట్టారు. వంద ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ చెరువుకు కట్ట ఎత్తు పెంచడంతోపాటు ఫీడర్ ఛానెల్ కొత్తగా నిర్మించడం, అలుగు నిర్మాణం, పూడికతీత పనులు తదితర పనులను చేపట్టారు. చెరువు నిండిన సమయంలో నీరు వృథాగా పోకుండా కింది చెరువులోకి నీరు వెళ్లేలా మరో కాల్వను నిర్మిస్తున్నారు. దీంతో పాటు ప్రధాన కాల్వ నిర్మాణ పనులు సైతం ముమ్మరంగా సాగుతున్నాయి. ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని చెరువును బాగు చేస్తుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.

'రైతు బజార్'కు మరో రోడ్డు



రైతు బజార్ వెనుకవైపు నిర్మిస్తున్న రోడ్డు

నారాయణఖేడ్: పట్టణంలో ఇటీవల ప్రారంభించిన రైతుబజార్‌లో అన్ని వసతులు కల్పించడానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఇటీవల బస్టాండ్‌ను పరిశీలించగా మంగల్‌పేట్, హనుమాన్ కాలనీ వాసులు తమకు సౌకర్యంగా ఉండేలా రైతుబజార్ వెనక వైపున మరో రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి స్థానిక సర్పంచ్ నజీబ్‌కు రహదారి నిర్మించాలని ఆదేశించారు. శని, ఆదివారం బస్టాండ్‌లో నుంచి పాలశీతలీకరణ కేంద్రం ఆవరణ గుండా రైతు బజార్‌లోకి వెళ్లడానికి రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. పనులను సర్పంచ్ నజీబ్ పర్యవేక్షించారు. పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు రెండో గేట్‌వైపు వ్యాపారాలు సాగక ఇబ్బందులు పడ్డ రైతులకు ఈ రహదారి ఏర్పాటు కారణంగా ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఈసందర్భంగా ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్ మాట్లాడుతూ..మరో రెండు రోజుల్లో పనులు పూర్తి చేసిరోడ్డును వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. రైతు బజార్‌లో త్వరలోనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మూత్రశాలలను వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. పనులను సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు గోపాల్, పంచాయతీ అధికారులు శ్రీనివాస్, మదన్‌లాల్ పర్యవేక్షించారు.

Zone Guide

నేటి నుంచి గంధాల ఉత్సవాలు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండలంలోని జుజాల్‌పూర్ శివారులోని సయ్యద్ గట్టుమౌలాలీ దర్గాలో జనవరి 1, 2వ తేదీల్లో గంధాల ఉత్సవాలు నిర్వహించనున్నారు. రాత్రి 10 గంటల నుంచి ఖవ్వాలీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. 1వ తేదీన గ్రామం నుంచి దర్గా వరకు గంధాల తరలింపు, 2న జల్సా, అలమ్, అన్నధానం కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవాలకు కర్ణాటకలోని హలాల్‌పూర్ పీఠాధిపతి హజ్రత్ అతా ఉల్లాషా ఖాద్రీ ఎజాజ్ ఓమధుఫీ మౌల్వీసాబ్ హాజరు కానున్నట్లు చెప్పారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

నేడు సాంబ శివుని జాతర

మనూరు(నారాయణఖేడ్): మనూరు మండల పరిధిలోని బోరంచ శివారులోని ఊడల మర్రిలో వెలిసిన సాంబశివుని జాతరను సోమవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు దుదగొండ, బోరంచ, తుమ్నూర్, మాయికోడ్, రాణాపూర్, రుద్రారం, సిందోల్, నారాయణఖేడ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కానున్నారు.

రేపు గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

కల్హేర్(నారాయణఖేడ్): గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు ఈ నెల 2న కల్హేర్ మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ దేవయ్య ఆదివారం తెలిపారు. మండలంలోని బీబీపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కమిటీ సభ్యులు శిక్షణకు హాజరు కావాలని కోరారు.

ఇంటర్వ్యూ

ప్రవీణ్‌చారి
అంశం : ఎరువుల విక్రయాలు
ఏఓ, కంగ్టి



కంగ్టి(నారాయణఖేడ్):

ప్రశ్న: ఈ పాస్ విధానం అంటే ఏమిటి?
జవాబు: ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సెల్ ద్వారా ఎరువుల విక్రయాలను చేపట్టడం

ప్రశ్న: ఈ విధానాన్ని ఎలా అమలు చేస్తారు?
జవాబు: రైతులు ఆధార్ కార్డుతో ఎరువుల డీలర్ వద్దకు వెళ్లి ఎరువులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: ఎప్పటి నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది?
జవాబు: డిసెంబర్ 25వ తేదీ నుంచి డీలర్ల వద్ద నున్న స్టాక్ వివరాలు ఈ పాస్ మిషన్లలో లోడ్ చేశాం. జనవరి 1 నుంచి ఈపాస్ ద్వారా అమ్మకాలు జరపాలని ఆదేశాలు జారీ చేశాం.

ప్రశ్న: మండలంలో ఎంత మంది ఎరువుల డీలర్లు ఉన్నారు?
జవాబు: మొత్తం 16 మంది డీలర్లు ఉన్నారు.

ప్రశ్న: రైతులు ఎంత మొత్తంలో ఎరువులు కొనుగోలు చేయాలనే పరిమితులు ఏమైనా ఉన్నాయా?
జవాబు: ఇప్పటి వరకు ఎలాంటి లిమిటేషన్స్ లేవు. భవిష్యత్‌లో వచ్చే అవకాశం ఉంది.

ప్రశ్న: దీని వల్ల ప్రభుత్వానికి ప్రయోజనం ఏముంది?
జవాబు: ఎరువులు ఎంత మేర అవసరం ఉంటుందో తెలుస్తుంది. ఎరువులు ఇతర రాష్ట్రాలకు తరలకుండా, పక్కదారి పట్టకుండా ప్రతీ బస్తా లెక్కా...పక్కాగా ఉంటుంది. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ఎరువులు దుర్వినియోగం కాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసే ప్రయత్నమే ఈ పాస్ విధానం.





రామచంద్రపురం(పటాన్‌చెరువు):తెల్లాపూర్ నుంచి ఉస్మానగర్‌కు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారింది. రేడియల్ రోడ్ల నిర్మాణంలో భాగంగా రోడ్డుపై మట్టిపోసి ఎలాంటి హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడంతో భారీవాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఆదివారం ఓ లారీ ఇలా ప్రమాదానికి గురైంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

విద్యకు కేరాఫ్ రుద్రారం

- గీతం యూనివర్సిటీతో పాటు పలు విద్యా సంస్థలు
- ఆధ్యాత్మికతకు నిలయం



రుద్రారంలోని గీతం యూనివర్సిటీ

పటాన్‌చెరు:ఆధ్యాత్మికతకు, విద్యా సంస్థలకు కేరాఫ్ అడ్రస్‌గా రుద్రారం గ్రామం విశేష ప్రాచుర్యం పొందుతోంది. ఆ గ్రామం నాలుగు దశాబ్దాల క్రితమే పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. ఇటీవల పటాన్‌చెరు మండలం పరిధిలోని రుద్రారంలో పరిశ్రమల స్థానంలో కొత్తగా విద్యా సంస్థలు వచ్చాయి. కాఫీ డే వంటి హోటళ్లు కూడ అక్కడ ఏర్పాటు అవుతున్నాయి. నియోజకవర్గం పరిధిలో రుద్రారం రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడిప్పుడే జోరందుకోంది. ప్లాట్ల క్రయవిక్రయాల సంఖ్య పెరుగుతోంది. రుద్రారంలో మల్టీ నేషనల్ కంపెనీ లాటిక్రేట్, తోషిబాతో పాటు ఎంఎస్ఎన్ పరిశ్రమలు ఉన్న విషయం తెలిసిందే. అలాగే గణేష్‌గడ్డలోని వినాయకుడి ఆలయం కర్ణాటక, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడ ప్రాచుర్యం పొందింది. 2009లో గీతం డీమ్డ్ యూనివర్సిటీ ఏర్పాటు కావడంతో రుద్రారం మరింత ప్రాచుర్యాన్ని పొందుతోంది. జాతీయ,అంతర్జాతీయ విద్యావేత్తల రాకపోకలు కొనసాగుతున్నాయి. ప్రపంచ స్థాయి విద్యా సదస్సులకు వేదికగా నిలుస్తోంది. గీతం(గాంధీ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్) డీమ్డ్ యూనివర్సిటీ లో ప్రస్తుతం ఏడు వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు.. స్థానికులకు ఆ యూనివర్సిటీతో ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగాయి.వీబీసీ ఫెర్రోఆల్లాయిస్ స్థానం లో గీతం యూనివర్సిటీ వెలసింది. అలాగే మరో ఇంటర్మీడియేట్ సెమిరెసిడెన్షియల్ కళాశాల కూడ అక్కడ స్థాపించారు. జాతీయ రహదారి కావడంతో మల్టీ చైన్ ఔట్‌లెట్ కాఫీడే, ఇతర ధాబాలు వెలిశాయి.

మన ఊరు

ఆదాయం పెరిగింది

గీతం యూనివర్సిటీ ఏర్పాటు కావడంతో రుద్రారం పంచాయతీకి ఆదాయం పెరిగింది. గ్రామంలో ఇంటింటికీ మరుగుదొడ్డి కట్టించాం. వంద శాతం పారిశుద్ధ్యం గ్రామంగా ఆ త్వరలోనే గుర్తింపు పొందనుంది. గ్రామస్తులకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి.

–ఎ.హరిశంకర్, గ్రామ కార్యదర్శి

ఉపాధి అవకాశాలు పెరిగాయి



గ్రామ పరిధిలో ఉపాధి అవకాశాలు పెరిగాయి. గతంలో పరిశ్రమల కారణంగా చదువుకున్న వాళ్లకే పని దొరికేది. కాని విద్యా సంస్థల్లో పని చేసేందుకు ఇక్కడి నిరక్ష్యరాసులకు కూడ పని లభిస్తోంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి.

–మహేశ్, రుద్రారం

న్యూస్ బాక్స్

వీరభద్రస్వామి దేవాలయ ఈఓగా నాగేందర్



బాధ్యతలు అప్పగిస్తున్న కృష్ణప్రసాద్

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయ ఈఓగా నాగేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం దేవాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కృష్ణప్రసాద్ దేవాలయ ఈఓగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ నాగేందర్‌కు బాధ్యతలను అప్పజెప్పారు.

అనాథలకు అండగా నిలవాలి



పిల్లలకు కంప్యూటర్ ఇస్తున్న శ్రీకాంత్ గౌడ్ తదితరులు

పటాన్‌చెరు టౌన్:ప్రతి ఒక్కరు అనాథలకు ఆసరాగా నిలిచి చేయూతనందించాలని జెడ్పీటీసీ సభ్యుడు గడీల శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చిట్కుల్ వడ్డెర్ కాలనీలోని మిషినరీ వెంచర్స్ చర్చిలో ఎస్ఆర్‌కే యువసేన ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు కంప్యూటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో చిన్నారులు,ఎస్ఆర్‌కే యువసేన నాయకులు దశరథ్, నాని, నాగరాజు, షకీల్, బాబా, నరేందర్‌గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

'నూతన' వేడుకలకు సిద్ధం





బేకరీ వద్ద కేక్‌ల విక్రయాలు, కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పటాన్‌చెరు టౌన్:నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు ప్రజలు సన్నద్ధులవుతున్నారు.2017కి వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం పలికేందుకు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. పట్టణంలోని ఎంజీ రోడ్డు, మార్కెట్ రోడ్డులో బేకరీల్లో ప్రత్యేకంగా న్యూ ఇయర్ కేకులను తయారు చేసి విక్రయిస్తున్నారు.యువకులు,పిల్లలు కేక్‌లను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. రూ.150 నుండి 500 వరకువిక్రయించారు.అలాగే నూతన క్యాలెండర్‌లకు కూడా గిరాకీ పెరిగిపోయింది.కాగా కొత్త సంవత్సరం వస్తోందంటే యువకుల్లో జోష్ ఉంటుంది.స్థానిక వైన్స్ షాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా పెరిగిపోయాయి.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి.పట్టణంలోని బ్లాక్ ఆఫీస్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ,సంబరాలు చేసుకున్నారు. అనంతరం శాంతినగర్‌లోని వృద్ధుల ఆశ్రమంలో వృద్ధుల మధ్య వేడుకలు జరుపుకున్నారు.వారికి నిత్యావసరాలను వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్ కుమార్,కుమార్ యాదవ్,వీరన్న, సుబ్బారెడ్డి, చైతన్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మన పటాన్‌చెరు

సాక్షి
సంగారెడ్డి
సోమవారం | జనవరి | 1 | 2018

వెండితెర



హలో:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీఏ మిడిల్ క్లాస్అబ్బాయి:
ఎస్‌వీ సినీ స్క్వేర్
11.00,2.00,6.00,9.00

10:
సంగీత(రామచంద్రాపురం)

హలో:
జ్యోతి 70ఎం.ఎం.

హలో:
జ్యోతి(బొల్లారం)
11.00,2.00,6.00,9.00

న్యూస్ బాక్స్

పట్టణ అభివృద్ధికి కృషి



కేక్ కట్ చేస్తున్న అంజయ్యయాదవ్

రామచంద్రపురం(పటాన్‌చెరు):రామచంద్రపురం డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మయూరినగర్‌కు చెందిన పలువురు కార్పొరేటర్ కార్యాలయం వద్ద నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పట్టణాన్ని మరింత అభివృద్ధి పరిచి నగరంలో అందరికి ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



సభలో మాట్లాడుతున్న యాదగిరి

పటాన్‌చెరు:తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసి పోరాటం చేసిన పద్మశాలీ కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గోశిక యాదగిరి అన్నారు. శనివారం ఆయన అమీన్‌పూర్ మండలం కేంద్ర బీరంగూడలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసు, కర్ణాటి శ్రీనివాసు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదెల్లి రవీందర్, జిల్లా అధ్యక్షుడు పడిగె సత్యం, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జన్ను మన్యము, నియోజకవర్గం సంఘం అధ్యక్షుడు వేదగిరి విఠల్ మల్లేష్,నాయకులు కొల్లూరు మల్లేషం తదితరులున్నారు.



ముమ్మరంగా ఆలయ పనులు

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని బొల్లారంలో పూరీ జగన్నాథస్వామి దేవాలయ పనులు వేగంగా జరుగుతున్నాయి. మూడు నెలల్లో ఆలయానికి సంబంధించిన పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని నిర్వాహకులు చెబుతున్నారు. ఒడిషాకు చెందిన భక్తులు ఆలయాన్ని నిర్మిస్తున్నారు.

వృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు):రాష్ట్రంలోని కుల వృత్తులను ప్రోత్సహించి, వారి ఆర్థిక ఆభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అదివారం మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో కోటి 10లక్షల రూపాయలతో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేశామన్నారు. ఇరవై ఏళ్లుగా ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించామన్నారు. తెల్లాపూర్ నుంచి ఉస్మాన్‌నగర్, కొల్లూర్, నాగులపల్లి, వెలిమెల మీదగా పటాన్‌చెరు మండలం పాటి చౌరస్తాకు పోయే మార్గం గతంలో గుంతలుగా ఉండేదన్నారు. దీంతో ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. రూ.11కోట్లతో రోడ్డును అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ భవనాలు నిర్మించామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆరేన న్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు రాములు గౌడ్, ఎంపీపీ ఉపాధ్యాక్షుడు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మమ్మ, అగమయ్య, ఎంపీటీసీ సభ్యులు బుచ్చయ్య, ఉపసర్పంచ్ విఠల్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు చిన్నారెడ్డి, లింగం, ఎంపీడీఓ సధీర్ తదితరులున్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి



కండువా కప్పుతున్న చంద్రశేఖర్

రామచంద్రపురం (పటాన్‌చెరు): నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని బలోపేతం చేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో పటాన్‌చెరు మండలం నందిగామకు చెందిన నర్సింగరావు, రాంబాబు, శంకర్, రామయ్యలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చిన అనేక మంది పార్టీలో చేరుతున్నారని వివరించారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

పటాన్‌చెరు టౌన్:పట్టణానికి చెందిన స్వాములు ఆదివారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. గురుస్వాములు, రాచమల్ల సంతోష్‌గౌడ్, సందీప్ , మహేందర్, సాయి, శ్రీకాంత్, వికాస్, వినయ్, అనిరుద్ధ, రాకేష్, స్వాములు, కాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకున్న స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. స్వాముల భక్తి గీతాలాపన, శరణుఘోషతో ఆలయం మార్మోగింది. గురుస్వాములు సర్ర భిక్షపతి,కాజు స్వాములను సన్మానించారు.



ఐలమ్మ సేవలు చిరస్మరణీయం



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

పటాన్‌చెరు: నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీమని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు నామాల నగేశ్ అన్నారు. ఆదివారం అమీన్‌పూర్‌లో ఐలమ్మ విగ్రహ స్థాపన పనులను పర్యవేక్షించేందుకు ఆయన వచ్చారు. విగ్రహం ఏర్పాటు చేసే స్థానంలో ఆమె చిత్రపటాన్ని ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షుడు నాగరాజ్, నాయకులు భిక్షపతి, ఇంద్రకరన్ గోపాల్, మహేందర్ పాల్గొన్నారు.

Zone Guide

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం డాక్టర్ నితిన్ విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి మంగళవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

వంటగ్యాస్ సమాచారం

పటాన్‌చెరు టౌన్ : పట్టణంలోని హెచ్‌పీ వంట గ్యాస్‌ను బుక్ చేసుకున్న వారికి ఒక్క రోజులోనే సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు డీలర్ తెలిపారు. ట్రాన్స్‌పోర్టు ద్వారా 24 గంటల సమయం పడుతుందన్నారు. వంట గ్యాస్ బుకింగ్‌కు 9666023456 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. సమస్యలు ఎవైనా ఉంటే 08455–242865 నంబర్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.10, కాకరకాయ 40, ఆలుగడ్డ 15, క్యారెట్ 35, బీట్‌రూట్ రూ.40, వంకాయ రూ.30, పచ్చిమిర్చి రూ.40, ఉల్లిగడ్డ రూ.40, బెండకాయ రూ.40, క్యాబేజి రూ.40, బీరకాయ రూ.50, చిక్కుడుకాయ రూ.40, బీర్‌నీస్ రూ.40. దోసకాయ 30, చామగడ్డ 40, నిమ్మకాయలు 10కి 5.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



2018 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని బొల్లారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు 2018 ఆకారంలో ఏర్పడి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. పాఠశాల ఉపాధ్యాయుడు పైసా సత్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఇంటర్వ్యూ

అంశం: చలికాలం..జాగ్రత్తలు

ఉమ

పీహెచ్‌సీ వైద్యురాలు



జిన్నారం(పటాన్‌చెరు):

ప్రశ్న: ప్రస్తుత చలికాలంలో ప్రధానంగా వచ్చే రోగాలు ఏంటి ?

జవాబు: చలికాలంలో ప్రధానంగా జలుబు, తలనొప్పి, జ్వరం లాంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వీటిని నివారించేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి.

ప్రశ్న: ప్రస్తుతం ఆసుపత్రికి రోగుల తాకిడి ఎలా ఉంది ?

జవాబు: గత నెలతో పోలిస్తే ఈ నెల రోగుల తాకిడి కొంతవరకు పెరిగింది. ప్రతి రోజు వందకు పైగా వస్తుంటారు.

ప్రశ్న: మందులు అందుబాటులో ఉన్నాయా?

జవాబు: అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. ప్రజలకు ఎలాంటి రోగాలు వచ్చినా ఆసుపత్రికి రావాలి. వైద్యులు, సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉంటారు.

ప్రశ్న:చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి ?

జవాబు:ప్రతి ఒక్కరు చెవులకు గాలి తగలకుండా చూసుకోవాలి. రాత్రిళ్లు తప్పక స్వెట్టర్ లాంటివి ఉపయోగించాలి. శరీరంలో ఎలాంటి మార్పులు వచ్చినా వైద్యులను సంప్రదించాలి.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

సదాశివపేట(సంగారెడ్డి): బెడ బుడగ జంగం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఆదివారం పట్టణంలోని రవీంద్రనగర్ కాలనీలో బెడ బుడగ జంగం హక్కుల దండు మండల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నానన్నారు. బుడగ జంగం ప్రజల కోరిక మేరకు శ్మశన స్థలం కేటాయిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర బెడ బుడగ జంగం వ్యవస్థాపక అధ్యక్షుడు చింతల రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమురి చంద్రయ్య, సహాయ కార్యదర్శి కళ్లెం నగేశ్, జిల్లా అధ్యక్షుడు కళ్లెం రవీందర్‌ల సమక్షంలో మండల అధ్యక్షుడుగా చిత్తారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోడమూరి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బెడ బుడగ జంగ హక్కుల దండు జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెల లాలయ్య సలహాదారులు విభూది రాములు ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కొండాపూర్(సంగారెడ్డి) :మండల పరిధిలోని గంగారం, మందాపూర్ గ్రామాల్లో ఆదివారం బీజేపీ నాయకులు శక్తి కేంద్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ అన్ని వర్గాల వారిని వివిధ కార్యక్రమాల ద్వారా సంఘటితం చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఆయా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ఓటర్ జాబితాలో గ్రామాల్లోని అనేక మంది పేర్ల గల్లంతైనట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు మల్లేశం,కిషన్‌కుమార్, ఆంజనేయులు, మల్లారెడ్డి, రమేష్, రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్, బాలనాథ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



కేక్‌లకు భలే డిమాండ్



హత్నూర(సంగారెడ్డి):నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం దౌల్తాబాద్‌లో బేకరీల వద్ద సందడి నెలకొంది. ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. దీంతో కేక్‌లకు డిమాండ్ ఏర్పడింది.

రూ.1152 కోట్లతో అభివృద్ధి పనులు



టీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే తదితరులు

సదాశివపేట(సంగారెడ్డి): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్, తోగర్‌పల్లి గ్రామాలకు చెందిన 200 మంది కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నేటి వరకు రూ.1152 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇందులో చాలా వరకు పూర్తికాగ మరికొన్ని ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. బంగారు తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. అనంతసాగర్ మత్సకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు మన్నే సుబుద్ధి, అడివయ్య, దామోదర్,, మునిరొద్దిన్‌ల ఆధ్వర్యంలో 150 మంది, తొగర్‌పల్లి గ్రామం నుంచి దావిద్, యాకుబ్, బాలనందం, అధ్వర్యంలో 50 మంది యువకులు టీఆర్‌ఎస్‌లో చేరడం అభినందనీయన్నారు. జెడ్పీ కోఆప్షన్‌మెంబర్ అమినోద్దిన్, కొండాపూర్ ఎంపీపీ విఠల్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడుసత్తాగౌడ్, మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌రావు దేశ్‌పాండె, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రాజు, టీఆర్ ఎస్ జిల్లా నాయకుడు చింతకుంట మల్లాగౌడ్, నాయకులు రఘునాథ్‌రెడ్డి, మల్లేశం, చంద్రమౌళి, మానిక్ రెడ్డి, జలెందర్, రాములు, వెంకట్‌రెడ్డి, అనందం, రత్నయ్య, అంజిరెడ్డి, జలీల్, భూపాల్‌రెడ్డి, రాములునాయక్, ప్రేమానందం తదితరులున్నారు.

‘వసతులు కల్పించడంలో సర్కార్ విఫలం’

టీమాస్ పట్టణ చైర్మన్ మల్లయ్య

సంగారెడ్డి జోన్:పట్టణంలో మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని టీమాస్ పట్టణ చైర్మన్ మల్లయ్య డిమాండ్ చేశారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివారం టీమాస్ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నిధులు ఉన్నా గుత్తేదారులు పని చేయడం లేదని ఆరోపించారు . సొంత ఇళ్లు లేక ఎందరో నిరుపేదలు అద్దెలు చెల్లించలేని పరిస్థితిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో పట్టాలు ఇచ్చిన పొజిషన్‌లు చూపలేదన్నారు. రాజీవ్ గృహ కల్ప పేరుతో డబ్బులు వసూలు చేసి ఎనిమిదేళ్లు గడుస్తున్నా నేటికి పొజిషన్ చూపకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పట్టణంలో పారిశుద్ధ్యం పడేకేసిందని, మురుగు వాడల్లోని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీలోని డంపింగ్ యార్డును తరలించాలని, శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల రెండో తేదీ నుంచి నుంచి టీమాస్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు మల్లేశ్వరీ, పట్టణ కన్వీనర్ ఎండీ మహబూబ్‌ఖాన్, సీహెచ్. హన్మంతులున్నారు.

డంపింగ్ సమస్య పరిష్కరించాలి

సంగారెడ్డి జోన్:మున్సిపల్ పరిధిలోని రామచంద్రారెడ్డి కాలనీలో రెండు మాసాలుగా ఇళ్ల మధ్య చెత్త వేయడమే కాకుండా కాల్చి ప్రజల ఆరోగ్యాలను దెబ్బతిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి యాదవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం చెత్తను పారబోసేందుకు వచ్చిన మున్సిపల్ ఆటోలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి చెత్తను సేకరించి ఇళ్ల మధ్య వేయకూడదని నిబంధనలు ఉన్నా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల డంపింగ్ యార్డు సమస్య పరిష్కరించ లేకపోతున్నారు. చెర్యాలలో డంపింగ్‌యార్డు నిర్మాణానికి మున్సిపల్ కార్యాలయం రూ.25 లక్షలు చెల్లిం చిన రైతులకు చెల్లించకుండా ఆర్డీఓ కార్యాలయ పరిధిలోనే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చెత్తను కాల్చడం వల్ల ప్రజలుఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి



మరియమ్మతో వైద్యులు, సిబ్బంది

సదాశివపేట(సంగారెడ్డి): ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి స్వీపర్ మరియమ్మ ఉద్యోగ విరమణ వీడ్కోలు కార్యక్రమం అదివారం ఘనంగా నిర్వహించారు. వైద్యులు ప్రసన్నలక్ష్మి, రఘు, చంద్రశేఖర్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపకార్యదర్శి భీంరావుపాటిల్‌లతో పాటు సిబ్బంది ఆమెను సన్మానించి విడ్కోలు పలికారు, కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మెరి ఉమా, మణికుమారి, విరోనిక, ప్రభారాణి, మల్లేశం, విదేశ్వర్, ప్రసాద్, సారయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, కిరణ్, మొహిన్, ప్రభారాణి, ప్రతాఫ్, రవిందర్, ఆజీమ్, లక్ష్మి, సుగుణ, యశోద తదితరులు పాల్గొన్నారు.